జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## ఏం కోల్పోయారో ప్రజలకు అర్ధమైంది!

- మళ్లీ అధికారం మనదే
- ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలతో కేసీఆర్
- పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.
- సినిమా ప్రొడ్యూసర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, సినీ ఆర్టిస్ట్ రవితేజ బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్.
- చాలాకాలం తర్వాత కార్యకర్తల భేటీలో మాజీ సీఎం కేసీఆర్



సిద్దిపేట, మహానాడు:
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చాలా కాలం తర్వాత కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో తనను కలిసేందుకు మిగతా.. 2లో

# కూటమికి పదవుల ఖుషీ!

- క్యాడర్‌ను మెప్పించిన నామినేటెడ్ జాబితా
- తొలి జాబితాపై పెదవి విరుపు
- టీటీడీ బోర్డుపైనా అదే అసంతృప్తి
- రెండో జాబితాలో పనిచేసిన వారికి పట్టం
- ఊహించని వారికి సైతం పదవులు
- టీడీపీకి 48, జనసేనకు 9, బీజేపీకి రెండు పదవులు
- ఇది బాబు మార్కు ఎంపిక అంటూ కితాబు



(మార్తి సుబ్రహ్మణ్యం)

కూటమి అధికారంలోకి వచ్చిన ఐదునెలల తర్వాత ప్రకటించిన నామినేటెడ్ పదవుల రెండవ జాబితా, కూటమి శ్రేణులను పూర్తి స్థాయిలో మెప్పించింది. ఇది టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు మార్కు ఎంపిక అని, ఎవరి ఒత్తిళ్లు లేకపోతే బాబు మార్కు ఎంపిక అంత అద్భుతంగా ఉంటుందో చెప్పేందుకు ఇది మరో నిదర్శనమన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.టీడీపీకి 48 పదవులు, జనసేనకు 9 పదవులు , బీజేపీకి రెండు పదవులు దక్కాయి.

59 మందితో శనివారం కూటమి ప్రకటించిన నామినేటెడ్ పదవులు మూడు పార్టీ శ్రేణులను మెప్పించాయి. ఇది పూర్తిగా పార్టీ పల్లకీ మోసిన వారికి కట్టిన పట్టంగా శ్రేణులు అభివర్ణిస్తున్నారు. తొలి జాబితాలో స్థానం లభించని సీనియర్లకు, రెండో జాబితాలో స్థానం కల్పించినట్లు కనిపిస్తోంది. ఐదేళ్ల జగన్ సర్కారుపై శివాలెత్తిన కొమ్మారెడ్డి పట్టాభి, ఆనం వెంకటరమణారెడ్డి, కావలి గ్రీష్మ, జీవీరెడ్డి, నీలాయపాలెం విజయ్‌కుమార్, మరెడ్డి శ్రీనివాసరెడ్డి, మన్నవ మోహన్‌కృష్ణ, దేగల ప్రభాకర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, తేజస్వి వంటి నేతలతోపాటు.. పార్టీని అంటిపెట్టుకుని చిత్తశుద్ధితో పనిచేస్తున్న శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, ఏ పార్టీతో సంబంధం లేని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుకు ప్రభుత్వ సలహాదారు పదవులివ్వడం శ్రేణులను మెప్పించింది.

ఇక పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రావి వెంకటేశ్వరరావు, కిడారి శ్రవణ్, డూండీ రాకేష్, బొడ్డు వెంకటరమణ చౌదరి, కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరసింహయాదవ్, డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్‌కు నామినేటెడ్ పదవులివ్వడంపై హర్షం వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో టికెట్ రాక నిరాశ చెందిన మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, రావి వెంకటేశ్వరరావుకు ఈసారి న్యాయం జరిగింది.

తొలి జాబితా..ఆ తర్వాత విడుదలైన టీటీడీ పదవులపై అసంతృప్తి, పెదవి విరుపు వ్యక్తమయింది. ఆ రెండూ 'వివిధ కోటా'ల ఖాతాలో వెళ్లాయన్న విమర్శలు వినిపించాయి. టీటీడీ బోర్డు అయితే పార్టీతో ఏ మాత్రం సంబంధం లేని, కార్యకర్తలు గుర్తించని వారికి పదవులిచ్చారని, విమర్శలు ఎదుర్కొన్న టీడీపీ నాయకత్వం.. తన రెండో జాబితాలో దిద్దుబాటుకు దిగి, శ్రేణులు మెచ్చే వారిని ఎంపిక చేసి, వారి పెదవులపై చిరునవ్వులు పూయించింది.

అయితే వీటికి డైరక్టర్ల ఎంపిక ఇంకెంత కాలం పడుతుందోనన్న క్యాడర్ నిరాశాపూరిత వ్యాఖ్యలకు, నాయకత్వం త్వరగా తెరదించాల్సిన అవసరం ఉంది. ఇంకా కొన్ని వందల పదవులున్న నేపథ్యంలో. వాటిపై కసరత్తు చేసేలోగా.. ప్రస్తుతం వేసిన బోర్డు, కార్పొరేషన్లకు డైరక్టర్లను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తే దాదాపు 500 మందికి పైగా స్థానం కల్పించవచ్చంటున్నారు. గత కొంత కాలం నుంచి సీఎం-పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ కార్యకర్తలు-నాయకుల నుంచి తీసుకుంటున్న దరఖాస్తులను కూడా పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

వివిధ పదవుల కోసం దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది కార్యకర్తలు-నేతలకు సైతం, వారి స్థాయిలో పదవులు ఇవ్వాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని సీనియర్లు గుర్తు చేస్తున్నారు. మరి ఆ ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేస్తారో చూడాలి. ఎందుకంటే ఇంకా పదవులు రాని-గత ఎన్నికల్లో టికెట్లు రాని నేతలు, వివిధ రూపాల్లో పార్టీకి సేవలందించిన వారికి, రాష్ట్ర స్థాయి సీనియర్లు, విపక్షంలో జిల్లా పార్టీలను మోసిన నాయకులకు పదవులు ఇవ్వలేదు. మిగతా.. 2లో

## అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయరాజుపై సస్పెన్షన్ వేటు

అమరావతి,మహానాడు:
అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయ రాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయరాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలస్ పై, అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలస్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.



తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలస్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది.

## ఏపీకి ఆక్సిజన్ అందించింది ప్రజలే..

- రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1గా తీర్చిదిద్దే వరకు నిద్రపోను
- సీ ప్లేన్ డెమో ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విజయవాడ, మహానాడు:
రాష్ట్రంలో సీ ప్లేన్ రవాణా సౌకర్యం కల్పించడం శుభ పరిణామమని.. భవిష్యత్తులో ఎయిర్ పోర్టుల కంటే సీ ప్లేన్ ద్వారా మిగతా.. 8లో






## కూచిపూడి థీమ్‌తో టెర్మినల్ డిజైన్లు

- న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించిన సీఎం
- గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,మహానాడు:
గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్ తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఉన్న డిజైన్లు అంత ఆకర్షణీయంగా లేవని... నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలని సిఎం సూచించారు. మిగతా.. 9లో

## మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్దాలే

- 6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?
- నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్‌లో చోటు కల్పిస్తారా?
- కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా?
- సభ్యసమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నట్లు?
- తక్షణమే విద్యా కమిషన్ ను రద్దు చేయాలి
- ప్రజాస్వామ్యవాదులారా కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి
- జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్ కే పరిమితమైనోడిని లీడర్ గా గుర్తిస్తారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- కరీంనగర్‌లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి
- సినిమా యూనిట్‌ను అభినందించిన బండి సంజయ్



కరీంనగర్,మహానాడు:
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు మిగతా.. 3లో



## రేవంత్ రెడ్డి బూతుల సీఎం - కేసీఆర్ రైతుల సీఎం

- రేవంత్ రెడ్డి తిట్లు, కేసిఆర్‌ది కిట్లు.
- ఆంధ్ర బాబుల బ్యాగులు మోసిన రేవంత్ రెడ్డికి కెసిఆర్, తెలంగాణ విలువ ఏం తెలుసు?
- రైతు బంధు వస్తది రుణమాఫీ జరుగుతది
- ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావు అక్కడ నుంచి పాదయాత్ర చేద్దాం రా రేవంత్ రెడ్డి
- 66 ఏండ్ల కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల పుణ్యమే మూసి కాలుష్యం.
- రాజకీయ నాయకులకు కూడా సెన్సార్ బోర్డు ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది
- కుల్చారం రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు.

9 లో



02

చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులు



03

రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి



09

ఓర్వకల్‌లో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు

## కులాల సర్వే గణన ప్రారంభంతో సరికొత్త విప్లవయాత్రకు శ్రీకారం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ కులగణన సర్వే చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన ప్రారంభమైందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి ఈ డేటాను వినియోగిస్తామని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మహారాష్ట్రలోనూ ఇదే జరగనుందని, పార్లమెంట్‌లో ఈ కులగణను ఆమోదించి, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం అడ్డుగోడలను బద్ధలు కొడతామని పేర్కొన్నారు.



రాహుల్ గాంధీ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ, రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణలో ఈరోజు కులాల సర్వే గణన ప్రారంభంతో సరికొత్త విప్లవయాత్రకు శ్రీకారం చుట్టామని రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాకారం కానుందని పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024 ||





శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని ముఖ్యమంత్రితో పాటు దర్శించుకున్న అనంతరం వేద పండితుల నుంచి వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

# నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి..

**నామినేటేడ్ పదవుల రెండో జాబితా...**

- అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్) క్యాబినెట్ ర్యాంక్ – మహమ్మద్ షరీఫ్ (నర్సాపురం–టిడిపి)
- అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్) క్యాబినెట్ ర్యాంక్ – చాగంటి కోటేశ్వర్ రావు
- ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – కూడిపూడి సత్తిబాబు (రాజమండ్రి – టిడిపి)
- ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – మాల సురేంద్ర (అనకాపల్లి – టిడిపి )
- ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – రోణంకి కృష్ణం నాయుడు (నరసన్నపేట – టిడిపి)
- ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్– పీవీజీ కుమార్ (మాడుగుల – టిడిపి)
- ఏపీ కురుబ – కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – దేవేంద్రప్ప (ఆదోని – టిడిపి)
- ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – ఆర్ సదాశివ (తిరుపతి – టిడిపి)
- ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – సావిత్రి (అడ్వొకేట్ – బీజేపీ)
- ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – పాలవలస యశస్వి (శ్రీకాకుళం – జనసేన)
- ఏపీ వాల్మీకి – బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – కపట్రాల సుశీలమ్మ (బోజమ్మ) (ఆలూరు – టిడిపి)
- ఏపీ వన్యకుల క్షత్రియ (వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ – సి ఆర్ రాజన్ (చంద్రగిరి టిడిపి)
- ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – నరసింహ యాదవ్ (తిరుపతి – టిడిపి)
- ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – చిలకలపూడి పాపారావు (రేపల్లె – జనసేన)
- ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు – టిడిపి )
- ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ – గండి బాబ్జి (పెందుర్తి – టిడిపి)
- ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయ వాడ – మంజులా రెడ్డి రెంటిచింతల – ( మాచర్ల – టిడిపి)
- ఏపీ స్టేట్ బయో – డైవర్సిటీ బోర్డు – నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి – టిడిపి)
- ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ – జీవి రెడ్డి (మార్కాపురం – టిడిపి )
- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ – మన్నవ మోహన్ కృష్ణ (గుంటూరు వెస్ట్ టిడిపి)
- ఏపీ కల్చరల్ కమిషన్ – తేజ్జస్వి పొడపాటి (ఒంగోలు – టిడిపి)
- ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ – పొలంరెడ్డి దినేష్ రెడ్డి (కోవూరు – టిడిపి)
- ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి – టిడిపి)
- ఏపీ గ్రంధాలయ పరిషద్ – గోనుగుంట్ల కోటేశ్వర రావు (నరసరావుపేట – టిడిపి)
- ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ – డేగల ప్రభాకర్ (గుంటూరు ఈస్ట్ – టిడిపి)
- ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు (కేకే చౌదరి – కోడూరు – టిడిపి)
- ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – చిల్లపల్లి శ్రీనివాస రావు (జనసేన)



- ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – ప్రగడ నాగేశ్వర రావు (యలమంచిలి – టిడిపి)
- ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ – మరెడ్డి శ్రీనివాస రెడ్డి (ఒంగోలు – టిడిపి)
- ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అథారిటీ – ఆనం వెంకట రమణా రెడ్డి (నెల్లూరు రూరల్ – టిడిపి)
- ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ – రఘురామ రాజు గొట్టిముక్కల (విజయవాడ సెంట్రల్ – టిడిపి)
- ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ – సావల దేవదత్ (తిరువూరు – టిడిపి)
- ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ – రావి వెంకటేశ్వర రావు (గుడివాడ – టిడిపి)
- ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ – కావాలి గ్రీష్మ (రాజాం – టిడిపి)
- ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ (దోన్ను దొర – టిడిపి(విజయనగరం జోన్) , రెడ్డి అప్పల నాయుడు – జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి – బీజేపీ(నెల్లూరు జోన్) , పోలా నాగరాజు – టిడిపి (కడప జోన్)
- ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ – సజ్జా హేమలతా (చీరాల – టిడిపి)
- ఏపీ నాటక అకాడమీ – గుమ్మడి గోపాల కృష్ణ (పామర్రు – టిడిపి)
- ఎన్టీఆర్ వైద్య సేవ – సీతారామ సుధాకర్ (విశాఖపట్నం సౌత్ – టిడిపి)
- స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ మిషన్ – కొమ్మారెడ్డి పట్టాభి రామ్ (విజయవాడ వెస్ట్ – టిడిపి)
- అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – స్వామినాయుడు ఆలాడ (అమలాపురం – టిడిపి)
- అనంతపూర్ – హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – (టిసి . వరుణ్ – అనంతపూర్ – జనసేన)
- అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – రూపానంద రెడ్డి (కోడూరు – టిడిపి)
- బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – సలగల రాజశేఖర్ బాబు (బాపట్ల – టిడిపి)
- బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – తెంటు లక్ష్మి నాయుడు (బొబ్బిలి – టిడిపి)
- చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – కే. హేమలత (చిత్తూరు – టిడిపి)
- కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – తుమ్మల రామస్వామి (కాకినాడ – జనసేన)
- కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – సోమిశెట్టి వెంకటేశ్వర్లు (కర్నూలు – టిడిపి)
- మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – మట్టా ప్రసాద్ (మచిలీపట్నం – బీజేపీ)
- నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (నెల్లూరు రూరల్ – టిడిపి)
- రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – బోడ్డు వెంకటరమణ చౌదరి (రాజానగరం – టిడిపి)
- శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ – కోరికన రవికుమార్ (శ్రీకాకుళం – జనసేన)
- విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అధారిటీ – ప్రణవ్ గోపాల్ (విశాఖపట్నం ఈస్ట్ )
- ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ – ముస్తాక్ అహ్మద్ (నంద్యాల టిడిపి)
- ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – డి. రాకేష్ (విజయవాడ వెస్ట్ – టిడిపి)
- ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – వి. సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి) (భీమవరం – జనసేన)
- ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ – కొత్తపల్లి సుబ్బారాయుడు (నరసాపురం – జనసేన)
- ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ – ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ – టిడిపి)
- ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ – డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ (ఒంగోలు – జనసేన)
- ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ – కిడారి శ్రావణ్ (అరకు వ్యాలీ – టిడిపి)



# చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులు

- **అదే చట్టం ముందు నిలబడక తప్పదు**
- **వారితో ఆ పని చేయించిన నేతలెవ్వరినీ వదిలిపెట్టబోము**
- **సుధారాణి కస్టోడియల్ టార్చర్ ఎపిసోడ్ ఒక కేస్ స్టడీ**
- **వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (లీగల్ వ్యవహారాలు) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి.**



**తాడేపల్లి,మహానాడు:** ఒక నియంత పాలనలో ఉన్న దేశం కంటే, అధ్వాన్న పరిస్థితులు ఇవాళ రాష్ట్రంలో ఉన్నాయి. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయని ఈ ప్రభుత్వం, చేతులెత్తేసి, దాన్నుంచి ప్రజలదృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దాన్ని ఎత్తి చూపాల్సిన బాధ్యత మీడియాది. అది ప్రజాపక్షాన నిలబడి దుర్మార్గాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

కానీ, దురదృష్టవశాత్తూ ఇక్కడ మెయిన్‌స్ట్రీమ్ మీడియా చంద్రబాబుకు దాసోహం అయి, ఆయనకు రోజూ వంత పాడుతోంది. దీంతో వాస్తవాలు ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మీడియాను ప్రభుత్వం అణిచివేయాలని చూస్తోంది. ఆ ప్రయత్నంలో భాగంగా, కేబుల్ ఆపరేటర్ల ద్వారా ఆ ఛానళ్ల ప్రసారం కాకుండా చూశారు. కానీ, ఒక్క సోషల్ మీడియా మాత్రం తన అదుపులో లేకపోవడంతో, కర్కశంగా వ్యవహరిస్తూ, దాన్నీ అణిచివేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఎందుకంటే అది వ్యవస్థీకృత విధానంలో లేదు. సోషల్ మీడియా తనకు కొరగాని కొయ్యగా మారిందని భావిస్తున్న సీఎం చంద్రబాబు, టార్గెట్ చేసి, దారుణంగా వేధిస్తున్నారు.

ఎవరైనా తప్పుడు పోస్టులు పెడితే చర్యలకు ఇప్పటికే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు ఉండగా.. కొత్తగా 111 సెక్షన్‌ను యాడ్ చేశారు. 246వ పార్లమెంటు కమిటీ ఆఫ్ హోం ఎఫెయిర్స్ దాన్ని కూలంకషంగా అధ్యయనం చేసి, పాస్ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలు కిడ్నాపింగ్, ల్యాండ్ గ్రాబింగ్, కాంట్రాక్ట్ కిల్లింగ్, ఎక్స్‌ట్రాక్షన్, బ్యాంక్ ఫ్రాడ్స్ వంటి నేరాల అదుపునకు సరిపోవు కాబట్టి, కొత్తగా బీఎన్ఎస్ చట్టంలో 111 సెక్షన్‌ను తీసుకొచ్చారు.

ఇప్పుడు రాష్ట్రంలో దాన్ని సోషల్‌మీడియా కార్యకర్తలపై ప్రయోగించారు. ఇంతకన్నా నియంతృత్వ ప్రభుత్వం ఎక్కడైనా ఉందా?

అదే చంద్రబాబు గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో వినండి.. అంటూ ఆ వీడియో ప్రదర్శించి చూపారు.

'సోషల్ మీడియాలో ఎవరైనా తప్పు చేశారని భావిస్తే, విచారణకు ముందు 41–ఏ నోటీస్ ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఎవరినైనా అరెస్ట్ చేయడానికి పోయినప్పుడు, పోలీసులు తప్పనిసరిగా యూనిఫామ్‌లో ఉండాలని, వారి పేర్లు ప్రదర్శించాలని కూడా ఉంది'.

మరి అప్పుడు ఇన్ని శ్రీరంగనీతులు చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ఎంత దారుణంగా వ్యవహరిస్తున్నాడో చూడాలన్న పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ఒక ఘటనను ప్రస్తావించారు.

**సుధారాణి. కస్టోడియల్ టార్చర్:**

సుధారాణి అనే సోషల్ మీడియా కార్యకర్త, తన భర్తతో కలిసి సిరిసిల్లలో టూవీలర్‌పై వెళ్తుంటే, ఈనెల 4న అరెస్ట్ చేసి తీసుకొచ్చిన పోలీసులు.. ఆమెను నాలుగురోజుల పాటు చిత్రహింసలు పెట్టారు. నాలుగు పోలీస్‌స్టేషన్లు తిప్పి, ఇద్దరు ఎస్పీలు, ముగ్గురు డీఎస్పీలు, ఏడుగురు ఎస్ఐలు, 200 మంది పోలీసులను అందు కోసం వాడారు. ఆమె బిడ్డలను కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారి ముందే తల్లిదండ్రులను హింసించారు. చట్టం ముందు అందరూ సమానం కదా? మరి సుధారాణి పట్ల అంత దారుణంగా వ్యవహరిస్తారు?

ఒట్టేసి చెబుతున్నా. న్యాయదేవత మీద ఒట్టేసి చెబుతున్నా. ఒక జగనన్న సైనికుడిగా చెబుతున్నా. 40 ఏళ్ల న్యాయవ్యవస్థలో న్యాయ నిపుణుడిగా చెబుతున్నా, ఒక ప్రజాస్వామ్యం మీద అచంచల విశ్వాసంతో చెబుతున్నా, రాజ్యాంగం మీద, న్యాయస్థానాల మీద ఉన్న విపరీతమైన గౌరవంతో మళ్లీ చెబుతున్నా..

దీనికి (సుధారాణి కస్టోడియల్ టార్చర్) బాధ్యులైనటు వంటి పోలీస్ ఆఫీసర్స్, ఆమెను హింసించిన మొత్తం టీమ్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్స్.. ఎందుకు చేశామా ఈ పని? ఎవరి ప్రోద్భలంతో చేశామా ఈ పని? అని కచ్చితంగా మీరు ఫీలయ్యే రోజు వస్తుంది. రాకుండా వదలము. ఇది గ్యారెంటీ. ఇదొక కస్టోడియల్ టార్చర్. ఆ టార్చర్‌కు ఇది ఉదాహరణ. కేస్ స్టడీ అవుతుంది.

'సుధారాణిని తెల్లవారుజామున 4 గం.కు రిమాండ్ చేశారు. మొత్తం నాలుగు పీఎస్‌లు, ముగ్గురు డీఎస్పీలు, నాలుగు పీఎస్‌ల ఎస్‌హెచ్‌ఓలు, ఇద్దరు ఎస్పీలు, 200 మంది పోలీసులు.. సుధారాణిని హింసించిన ప్రక్రియలో భాగస్వాములు. అంత మంది కలిసి ఆమెను హింసించడానికి ఆమె ఏమైనా టెర్రరిస్టా?.

ఒకవేళ సుధారాణి రిలీజ్ అయితే మళ్లీ అరెస్ట్ చేయడానికి ఎక్కడెక్కడి నుంచో వ్యాన్లలో 200 మంది పోలీసులు వచ్చారు. కోర్టు బెయిల్ ఇస్తే, మళ్లీ లిఫ్ట్ చేయడానికి వచ్చారు. దీంతో ఆమె భయపడి, బెయిల్ పిటిషన్ కూడా వేయలేదు. పోలీసులను చూసి ఆమె అంత భయపడ్డారు. కనీసం జైలులో అయినా బతకొచ్చు అను కున్నారు.అంటే రాష్ట్రంలో బతికేకన్నా, జైలు పదిలం. అని ఒక్కొక్కరు అనుకుంటున్నారంటే, పరిస్థితి ఎంత దారుణమో చూడండి.

ఇది ప్రశ్నిస్తే గొంతు నొక్కేస్తారా? ఎంత కాలం మీరు ప్రజావాణిని నొక్కేయాలని ప్రయత్నిస్తున్నారు? ఇది మీరు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా? ఇది చంద్రబాబు చేసే ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా? మీ ప్రభుత్వంలో ఉన్న వ్యవస్థలు చేసే ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా? వ్యవస్థల్లో మీ మనుషుల చేసే ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా?. మరి ఇది సెక్షన్ 111 కింద రాదా?

ఇంకా విచిత్రం. ఎన్టీఆర్ జిల్లా. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

సోషల్ మీడియాలో కంటెంట్ ద్వారా చేయకూడనివి అంటూ, ఒక ప్రకటన జారీ చేశారు. కులమతాల మధ్య విద్వేషాలు పెట్టకూడదని చెప్పారు. మరి ఈ మధ్యే చూశాం. అత్యున్నత స్థానంలో ఉన్న రాజకీయ నాయకుడు కుల, మతాలు రెచ్చగొట్టలేదా? ఇది దీనికి వ్యతిరేకం కాదా?

తప్పుడు సమాచారం పెట్టడం కూడా ఈ చట్టం ప్రకారం నేరం. మా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై అదే నేరం మోపారు.

ఈరోజు (శనివారం) సాయంత్రం, టీడీపీ అఫీషియల్ ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. 'తాడేపల్లి కొంపలో జగన్ జల్సాలు. పెన్ను, పేపర్ ఖర్చు కోసం రూ.9.84 కోట్లు ఖర్చు చేశారని'. మరి ఇది నిజమా? తప్పుడు సమాచారం కాదా? ఆడిట్ రిపోర్ట్స్ చూశారా? బడ్జెట్ అలకేషన్ చూశారా? ఇది పూర్తిగా తప్పుడు సమాచారం కాదా? ఇంకా ఎగ్ పఫ్‌ల కోసం రూ.3.62 కోట్లు, ఎలుకలు పట్టడం కోసం రూ.1.36 కోట్లు ఖర్చు పెట్టారని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఇది తప్పుడు సమాచారం కాదా? జగన్ సెక్యూరిటీ కోసం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారా? ఇవన్నీ తప్పుడు సమాచారం కాదా? అది టీడీపీ ట్విటర్‌లోనే పోస్ట్ చేశారు.

మరి ఇది నేరం కాదా సీపీగారు చెప్పండి. రేపు వచ్చి నేను ఫిర్యాదు చేస్తాను. చర్య తీసుకుంటారా? చంద్రబాబును లోపల వేస్తారా?. మీకు ఆ ధైర్యం ఉందా? గొంతులేని వాళ్లను బూటు కాళ్ల కింద తొక్కారు. కేసు పెట్టారు.

నేను స్వయంగా వచ్చి ఫిర్యాదు చేస్తాను. టీడీపీపై చర్య తీసుకుంటారా? ఇది సెక్షన్ 111 కిందకి రాదా? తప్పుడు సమాచారం అయినప్పుడు చర్య తీసుకునే ధైర్యం ఉందా? రాజ్యాంగం ముందు అందరూ సమానమే కదా? 14వ అధీకరణం ప్రకారం చట్టం ముందు అందరూ సమానం కదా?

మీరు చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పోస్టు చేస్తే, లోపల వేస్తామన్నారు. ఈ సాయంత్రం టీడీపీ అంత పచ్చిగా తప్పుడు సమాచారం పోస్టు చేస్తే, మేము ఫిర్యాదు చేస్తే, చర్య తీసుకుంటారా? లేదా?

ఇంకా కొన్ని గంటల ముందు లోకేష్ తన పర్సనల్ ట్విటర్‌లో మధ్యాహ్నం 2.15కు ఒక పోస్ట్ చేశారు. 'విద్యార్థులను నేను అడుగుతున్నాను. మీ పెన్ ఎంత ఖరీదు అవుతుంది? అదే జగన్ తన ప్యాలెస్‌లో పెన్‌ల కోసం ఏకంగా రూ.9.84 కోట్లు ఖర్చు పెట్టారు'.. అని లోకేష్ పోస్ట్ చేశారు.

ఇది కూడా తప్పుడు సమాచారం కాదా? బీఎన్ఎస్ చట్టం 111 సెక్షన్ ప్రకారం చర్య తీసుకుంటారా? మేము ఆధారాలు చూపుతున్నాం. ఫిర్యాదు కూడా చేస్తాం. నిజానికి మీరు సుమోటోగా కేసు రిజిస్టర్ చేయొచ్చు. ఆ విధంగా అందరికీ ఒకే చట్టం అని చూపండి. ఇంకా ఏం రాశారు? తాడేపల్లిలో విధ్వంస ప్లాన్‌లు గీసేందుకు పెన్‌ల కోసం రూ.9.84 కోట్లు ఖర్చు చేశారని కూడా రాశారు.

**గతి తప్పిన మెయిన్‌స్ట్రీమ్ మీడియా:**

ఇంకా మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో ఏం రాశారు? ఒకసారి చూడండి. 'వైకాపా సోషల్ మీడియా ఉన్మాదుల కర్మాగారం' అని రాశారు. మరి అది నిజమైతే, మీరు పరిశుద్ధ ఆత్మలా?.

మీకు వంత పాడే మీడియా ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే దాదాపు మొత్తం మెయిన్‌స్ట్రీమ్ మీడియా మీ చేతుల్లో ఉంది.

ఏదో మిగిలిన మీడియా కొంత ఉంటే, దాన్ని కేబుల్ ఆపరేటర్ల ద్వారా కట్ చేయించారు కదా? ఇక మిగిలిన సోషల్ మీడియాను కూడా ఇలా కట్టడి చేయాలని అనుకుంటున్నారా? కానీ, ఒక్క విషయం గుర్తు పెట్టుకొండి.

బాధ పడ్డ ప్రజలు దేన్నీ మర్చిపోరు. కేవలం అధికారం కోసమే కదా? మీరు ఇదంతా చేస్తోంది.

ఐటీడీపీ పెట్టి, దాని ద్వారా ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారు. అది ఆర్గనైజ్డ్ క్రైమ్ సిండికేట్ కాదా? ఏ నాయకుడు మాట్లాడినా, ఏం చెప్పినా, క్షణాల్లో వందలు, వేల పోస్టులు చేస్తున్నారు.

కాబట్టి, అవన్నీ పోలీసులకు చూపుతాం. వారు కేసు పెట్టకపోతే, చట్టపరంగా చర్యలకు దిగుతాం. పోలీసులు చట్టానికి అతీతులు కారన్న విషయం మర్చిపోకండి అని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏం కోల్పోయారో ప్రజలకు అర్ధమైంది!

మొదటి పేజీ తరువాయి..

వచ్చిన కార్యకర్తలతో కేసీఆర్ ముచ్చటించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ ఏమన్నారంటే... అన్ని జిల్లాలో జనం చెబుతున్నారు. మళ్ళీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. వచ్చే ఎన్నికల్లో 100 శాతం మనమే అధికారంలోకి వస్తాం. అందులో అనుమానమే లేదు..ప్రజలు ఏమి కోల్పోయారో వారికి అర్థం అయ్యింది.

ఇప్పటికే కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయాయి. అందరూ కష్టపడి పనిచేయాలి.

అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి..విన్నీ లోపల వేయాలని మనం చూడం. ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలి..నిర్మాణం చేయాలి..పదిమందికి లాభం చేయాలి. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో మీరు చూస్తున్నారు. గత ఎన్నికల్లో మనం మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు 10 శాతమే..కానీ 90 శాతము ఎవరు ఆడగకున్న పనులు చేసి చూపించాం.


# సినిమా మేము చూపెడతామా? రేవంత్ రెడ్డి చూపెడతాడో చూద్దాం

**రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు**

**ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్ ,బీ ఆర్ ఎస్ నేత స్వామి యాదవ్**

**హైదరాబాద్, మహానాడు:** సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన పేరుతో బజారు భాష మాట్లాడుతున్నారు. మూసీ నది ప్రక్షాళన స్టార్ట్ చేసింది బిఆర్ఎస్ పార్టీ. బి ఆర్ ఎస్ అడ్డుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం దురదృష్టకరం. మూసీ నది అభివృద్ధి పేరుతో నిర్వాసితులకు నష్టం జరగొద్దని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నల్గొండ జిల్లా రైతులను సీఎం రేవంత్ రెడ్డి రెచ్చ గొడుతున్నారు. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో 32 ఎస్టీపీలను నిర్మించారు. దాదాపు 8 ఎస్టీపీల నిర్మాణం పూర్తి అయింది. మూసీ అభివృద్ధి చైర్మన్ గా నన్ను నియమించి కేసీఆర్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

అర్ధరాత్రి పోలీసులను పంపి ఇళ్లను ఖాళీ చేయాలని ప్రభుత్వం పేదలపై ఒత్తిడి తెస్తోంది. మూసీ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్యాకేజీ అమలు చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి భాష,పద్దతి మార్చుకోవాలి. మూసీ నిర్వాసిత ప్రజలకు నష్ట పరిహారం ఇవ్వాలని బుల్డోజర్లకు అడ్డం పడతామని బిఆర్ఎస్ చెప్పింది.




పేదలకు నష్టం జరగకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మూసీని అభివృద్ధి చేసింది. టెండర్లు కాకుండా లక్షా 50 వేల కోట్లు అని సీఎం ఎందుకు చెప్పారు? సినిమా మేముచూపెడతామా? రేవంత్ రెడ్డి చూపెడతాడో చూద్దాం. కాంగ్రెస్ పార్టీకి టచ్ లోకి వెళ్లిన వాళ్ళు మాతో టచ్ లో ఉన్నారు. సీఎం ప్రజలకు రోల్ మోడల్ గా ఉండాలి. రేవంత్ రెడ్డి సంస్కారవంతమైన భాష మాట్లాడాలి. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో ఎన్ని అమలు చేసిందో ప్రజలకు తెలుసు. రుణమాఫీ ఎంతమంది రైతులకు అయిందో తెలుసు.

మూసీ నది ఒడ్డుకు ఉన్న వాళ్ళు దినదినగండంతో బతుకుతున్నారు. మూసీలో మురికి నీరు లేకుండా ఉండటం కోసం ఎస్టీపీల నిర్మాణం జరిగింది. నల్గొండ రైతుల కోసమే 3 వేల కోట్లతో ఎస్టీపీల నిర్మాణం చేశాము.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024





# రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి

- కాకినాడ జిల్లాలో ఇద్దరు విద్యార్థులు చనిపోతే పోలీసుల తీరుతో బాధితులకు మనస్తాపం
- ఇంతటి బాధలోనూ రేవంత్ తల్లిదండ్రులు అవయవదానం చేయడం కదిలించింది
- మృతుల కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శ
- పోలీసుల తరపున ఆ కుటుంబాలకు క్షమాపణ...
- సొంత ట్రస్ట్ నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం

మంగళగిరి, మహానాడు:

రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

పోలీసులు బాధ్యతగా పని చేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులను పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని తెలిపారు.

మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో శనివారం ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భీమవరం ప్రాంతానికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడకు చెందిన నాదెండ్ల నిరంజన్‌ల కుటుంబ సభ్యులను పవన్ కల్యాణ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించి పోయారు. మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ 'పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషయం బాధించింది. ప్రమాదంపై ఫిర్యాదు చేసేందుకు వారి తల్లిదండ్రులు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కి వెళ్లగా అక్కడ అధికారులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని తెలిసింది.

కనీసం సమాధానం చెప్పకపోగా పోలీసులు మాట్లాడిన తీరు బాగాలేదు. రోడ్డు ప్రమాదంలో బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ తీవ్రమైనది. అంతటి కష్టాన్ని దిగమింగుకున్నారు. ఇద్దరు విద్యార్థుల్లో రేవంత్ బ్రెయిన్ డెడ్ అయితే... ఆయన తల్లిదండ్రులు అవయవదానం చేయడం నన్ను కదిలించింది. అయితే, పోలీసులు ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న వైద్యుడు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడం దారుణం.

### కేసుల భయాలు కంటే తక్షణ సాయం అవసరం

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని తక్షణం ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఘటనా స్థలిలో ఉన్నవారిపై ఉంటుంది. కేసుల భయాల నుంచి బయటకు రావాలి. పోలీసులు ఉన్నతాధికారులు ఈ అంశం మీద అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. క్షతగాత్రులకు తక్షణం వైద్యం అందితే ప్రాణాలు దక్కే అవకాశం ఉంటుంది. కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటనలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల నేను క్షమాపణలు చెబుతున్నాను అని పవన్ కల్యాణ్ అన్నారు.




శ్రీశైలం దేవస్థానంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





# ముందు రైతుల కల్లాల్లో యాత్ర చేయండి

ధాన్యం కొనుగోలు చేసేందుకు నొప్పేంటి?
కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

రెవన్నపల్లి,మహానాడు:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తి కావచ్చింది..వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులకు అనేక హామీలిచ్చింది. రైతులకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద రూ. 15 వేల చొప్పున ఆర్థిక సాయం, కౌలు రైతులకు రూ. 12 వేలు ఇస్తామన్నది.

వరి ధాన్యంతో పాటు పత్తిపై రూ.500 బోనస్ ఇస్తామంటూ ప్రకటించింది. అమలుకు నోచుకోలేదు.అరకొరగానే రుణమాఫీ జరిగింది. ధాన్యంపై బోనస్ పేరుతో మోసం చేసింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తమని చెప్పింది. అధికారంలోకి వచ్చాక సన్నవడ్లకే బోనస్ ఇస్తమని సన్నాయినొక్కులు నొక్కుతున్నది.

తెలంగాణ ప్రాంతంలో రైతులు అత్యధికంగా దొడ్డువడ్లు మాత్రమే పండిస్తరు.ధాన్యం మార్కెట్ యార్డులోకి వచ్చి 2 నెలలు గడిచాక సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తమని చెప్పి నిబంధనలు పెడుతోంది. రాష్ట్రంలో 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే, 17 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది. రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ప్రచారంలో రైతులు రుణాలు బ్యాంకుల్లో తీసుకుంటే అప్పు కట్టొద్దని, డిసెంబరు 9న సోనియా జన్మదినం రోజున రుణమాఫీ చేస్తమని ప్రకటించారు. 11 నెలలు గడిచినా దిక్కులేదు.

100 రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తమని చెప్పారు. అమలు చేయకుండా మోసం చేశారు. మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎప్పుడొస్తయో తెలియదు.. మూసీలోకి వస్తున్న హైదరాబాద్ డ్రైనేజీని క్లీన్ చేస్తరో తెలియదు. కానీ, రైతులను రెచ్చగొడుతూ మూసీకి ఇరువైపులా ఉన్న పేదల ఇండ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నరు.

ముఖ్యమంత్రి యాత్ర చేస్తామని చెప్పుకుంటున్నరు. ముందు రైతుల





కల్లాల్లో యాత్ర చేయండి. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కల్లాలకు తీసుకొస్తే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ వరి ధాన్యం విషయంలో ఢిల్లీలో ధర్నా చేశారు. అది ఎందుకు చేశారో ఆయనకే తెలియదు. గత 2 నెలలుగా ధాన్యం కొనుగులో చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనపడుతోంది.ముఖ్యమంత్రి రేవంత్ బోటు షికారు చేశారు.. కనీసం ఆయన రైతు కల్లాలకొచ్చి రైతుల ఇబ్బందులు తెలుసుకుంటే బాగుండేది. రైతు భరోసా ఇవ్వలేదు.. కౌలు రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.

ఒక్క కొత్త ఇల్లు కట్టలేదు కాని.. బుల్డోజర్లతో తొక్కించి మరీ ఇండ్లు కూలగొడుతానంటున్నరు. ధాన్యం కొనుగోళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడదు. కేంద్ర ప్రభుత్వమే పైసలు చెల్లిస్తుంది. ధాన్యం కొనుగోలుపై ప్రతి నయా పైసా వడ్డీ రూపంలో కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర (రూ. 2,320), మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్ పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు.. ఇలా ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. మరి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు నొప్పేంటి?

2014లో కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ నుంచి 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేవారు. నేడు మోదీ ప్రభుత్వం రాష్ట్రం నుంచి 93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నది.

మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు విషయంలో ఏడాదికి రూ. 1,536 కోట్లు ఖర్చు చేస్తే.. నేడు నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది.

2014లో 2 లక్షల 62 వేల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే.. మోదీ ప్రభుత్వంలో 20 లక్షల పైగా మంది రైతుల నుంచి కొనుగోలు జరుగుతున్నది. 2014లో ఎంఎస్ పీ క్వింటాలుకు రూ. 1300 ఉంటే.. నరేంద్ర మోదీ గారు ప్రధాని అయ్యాక ఎంఎస్ పీ రూ. 2320 కి పెరిగింది. ధాన్యం కొనుగోలు విషయంలో మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే.. రైతులకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రం చేతులు రావడం లేదు. రైతులంటే ఎందికింత కక్ష..? రైతుల ధాన్యం కొనుగోలు చేయకపోవడమేనా ఇందిరమ్మ పాలన అంటే కొనుగోలు కేంద్రాలకు అధికారులు ఎందుకు రావడం లేదు?నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో 83 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు కల్పించి, 34 రూపాయలకు కేజీ బియ్యం కొనుగోలు చేసి పేద ప్రజలకు ఉచితంగా రేషన్ అందజేస్తున్నది.

రాహుల్ గాంధీకి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలోని రైతుల కల్లాలు, కొనుగోలు కేంద్రాలకు రావాలి. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టారు. జార?ండ్, మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ కు ఇదే గతి పడుతుంది.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదు.. రైతు ఏడ్చే రాజ్యం బాగుపడదు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం చాలావరకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కిలో వడ్లు కూడా కొనుగోలు చెయ్యలే. టార్పాలిన్లు, కాంటాలు, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లి ప్రజలు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేశామంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నరు.

### మీకు 2500 వచ్చాయా..?

రైతు కల్లాల సాక్షిగా రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ఎంతవరకు అమలు గురించి కేంద్రమంత్రి అడిగితెలుసుకున్నారు. కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ముక్తకంఠంతో సమాధానం చెప్పిన రైతులు, మహిళలు, యువకులు, రైతు కూలీలు.

అమ్మ.. భారతమ్మ..
కౌలు రైతు జంగమ్మ..
మీకు 2500 వచ్చాయా..?
రుణమాఫీ వచ్చిందా..?
కౌలు 12000 వచ్చాయా..?

అని మీడియా సమావేశంలో మహిళలు, రైతులు మహిళా కౌలు రైతుల్ని కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలు గురించి మీడియా ముఖంగా అడిగారు. మాకు ఇప్పటి వరకు రాలేదని మహిళ రైతులు అన్నారు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్దాలే

మొదటి పేజీ తరువాయి..

వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య సమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లను కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

కరీంనగర్‌లోని మమతా థియేటర్‌లో బీజేపీ కార్యకర్తలు, ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంతరం వారితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎవరేమన్నారంటే..

టైగర్ జితేందర్ రెడ్డి మూవీని చూసే అవకాశం కలిగింది. నేను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలిదానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్న. వాళ్ల త్యాగాలు వృధా కాకుండా దేశం కోసం పనిచేయాలని నేను కూడా ఏబీవీపీలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన.

ఆనాడు ఒక్క కార్యకర్త బలిదానమైతే... వందల మంది కార్యకర్తలు పుట్టుకొచ్చారు. జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే.

దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదు. జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు. ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమే. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత 'భారత్ మాతాకీ జై' నినాదం. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీని పోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయటపడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే... అర్ధం చేసుకోండి.

ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచనవల్ల ఇయాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నాం. అనేక కార్యకర్తలకు, ప్రజలకు స్పూర్తినిచ్చే సినిమా. ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారు. జితేందర్ రెడ్డి స్పూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారు.

మంచి ఆలోచనలున్న ప్రతి ఒక్కరూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న వాళ్లంతా జితేందర్ రెడ్డి సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్లకు జాతీయ వాదులందరి తరపున క్రుతజతలు తెలియజేస్తున్నా.

దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇయాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించడం సిగ్గు చేటు. నక్సలైట్ భావజాలమున్న వారివల్లే ఎంతో మంది జితేందర్ రెడ్డి లాంటోళ్లు చనిపోయారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు. విద్యా కమిషన్ లో నక్సలైట్ భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లో చోటు కల్పించడం ద్వారా వారి త్యాగాలను కూడా వృధా చేశారు. ఇది ఏ మాత్రం మంచి పద్దతి కాదు...

జాతీయ వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వాళ్లంతా నూతన విద్యా కమిషన్ ను రద్దు చేయాలని కోరుతున్నా. రేవంత్ సర్కార్ కూడా తక్షణమే కమిషన్ ను రద్దు చేసి కొత్త వారికి ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరుతున్నా.

అబద్దాలంటేనే కాంగ్రెస్ పార్టీ. మోసాలు, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి. మహారాష్ట్రకు పోయి అబద్దాలు చెప్పడం కాదా? తెలంగాణలో తిరిగి ఆ విషయాలు చెప్పే దమ్ముందా? కాంగ్రెస్ పార్టీ నిజంగా 6 గ్యారంటీలను అమలు చేసి ఉంటే.. కోట్లు ఖర్చు పెట్టి మహారాష్ట్రలో ఇచ్చిన యాడ్స్ లో ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదు?

ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు చేశామని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇంకా 20 లక్షల మంది రైతులకు నయాపైసా రుణమాఫీ కాలేదని చెప్పే దమ్ముందా? మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు, నిరుద్యోగులుకు రూ.2 లక్షల మాఫీ, విద్యార్థులకు రూ5 లక్షల భరోసా కార్డు, వృద్దులకు నెలనెలా రూ.4 వేల ఫించన్, పేదలందరికీ ఇండ్లు ఇచ్చారా?

ఇవేమీ అమలు చేయకుండా మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు చెప్పడం సిగ్గు చేటు... మేం కూడా మహారాష్ట్రలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ బండారాన్ని బయటపెడతాం.

6 గ్యారంటీలు, రుణమాఫీపై నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల విపరీతమైన వ్యతిరేకత వచ్చింది. అందుకే నివేదికను బయటపెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ వెనుకాడుతోంది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో కర్రు కాల్చి వాతపెట్టారు. ఈసారి మహారాష్ట్రలో కూడా అదే జరగబోతోంది.

బీజేపీపై యుద్ధం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు.. దేనికోసం యుద్ధం చేస్తారు? ఈ దేశంలో 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినందుకా? ట్రైబల్ వర్శిటీ ఇచ్చినందుకా? ట్రిబుల్ ఆర్ రోడ్డుకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీ నిధులు ఇస్తున్నందుకా? గ్రామాలకు నిధులు ఇస్తున్నందుకా? జాతీయ రహదారుల కోసం రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నందుకా?

కేసీఆర్ సర్కార్ తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయలకు పైగా అప్పు చేసి దోచుకుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు మించి అప్పులు చేస్తూ ప్రజలను బిచ్చగాళ్లను చేస్తోంది. తెలంగాణలో ప్రజలు కేసీఆర్ ను ప్రజలెప్పుడో మర్చిపోయారు. అందుకే ఫాంహౌజ్ కే పరిమితమైండు. ఎన్నికలప్పుడే బయటకొచ్చే కేసీఆర్ లాంటి నాయకుడిని తెలంగాణ సమాజం లీడర్ గా భావించదు. వరదలొస్తే బయటకు రాలే. రైతులు అరిగోస పడుతుంటే రాలే.

నిరుద్యోగులు రోడ్డున పడితే రాలే.. 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తే రాలే.. కానీ కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తడు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఇక ఎన్నడూ నమ్మరు. కేసీఆర్ పాలనను తలుచుకుంటేనే ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్. కాంగ్రెస్ కూడా అంతకుమించి దారుణమైన పాలన చేస్తోంది. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డట్లయింది. ఈసారి అందుకే రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా బీజేపీకి ఓటేసి గెలిపించేందుకు సిద్ధమయ్యారు.

రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచులను, ఆటో డ్రైవర్లను, రైతుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ గురించి అడిగితే ఆ పార్టీ చేసిన మోసాలను చెబుతారు. ముఖ్యంగా మాజీ సర్పంచులారా... మీ గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి. ఏ పార్టీకి ఓట్లేస్తే గ్రామాలకు నిధులొస్తాయి? ఏ పార్టీకి ఓట్లేస్తే మీకు న్యాయం జరుగుతుందో ఆలోచించండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరుతున్నా.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 10, నవంబర్ 2024 ‖

## ఘనంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు

నరసరావుపేట, మహానాడు: నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో అద్దంకి ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు నరసరావుపేట నియోజకవర్గ కూటమి నేతలు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి వాసిరెడ్డి రవీంద్ర మాట్లాడుతూ గొట్టిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. అలాగే, వారి జీవిత కాలం ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొని గొట్టిపాటి రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.



## వర్రా రవీంద్రా రెడ్డికి వైసీపీ నుంచే ప్రాణ హాని!

- పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సెల్ఫీ వీడియో రిలీజ్

పులివెందుల, మహానాడు: వర్రా రవీంద్ర విషయంలో వైసీపీ డ్రామాలు ఆడుతోంది. వైసీపీ వాళ్ళే సోషల్ మీడియాలో లీకులు ఇస్తూ అరెస్టు చేశారు అంటారు... వాళ్ళే తప్పించుకున్నాడు అని పోస్టులు చేస్తున్నారు. వైసీపీ నుంచే అతని ప్రాణానికి హాని ఉందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవి సెల్ఫీ వీడియో రిలీజ్ చేశారు. అతనికి ప్రాణ హాని కలిగించి ఆ నేపాన్ని ఆంధ్రా పోలీసుల మీద, టీడీపీ కూటమి మీద నింద వెయ్యలని చూస్తున్నారు. వర్రా రవీంద్రా విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారణ చేయాలని. రాఘవ రెడ్డి పాత్ర కీలకమైనది. గతంలో వివేకానంద రెడ్డి హత్య కేసులో కూడా కీలకంగా ఉన్నాడు. వర్రా రవీంద్ర రెడ్డి రాఘవ రెడ్డితో ఫోన్ టచ్ లో ఉన్నాడు. పోలీసులు నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన అదుపులోకి తీసుకోవాలి.

## ఆర్డీవో మురళి అరెస్ట్!



తిరుపతి, మహానాడు: ఆర్డీఓ మురళిని అరెస్టు చేశారు. తిరు పతిలో అరెస్ట్ చేసి ఏక కాలంలో తిరుపతి, మదనపల్లెలో గల మురళి ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. మదనపల్లె రూరల్ పొన్నూటిపాళ్యం వీఆర్వో శేఖర్ ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు చేస్తున్నారు.



తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పల్నాడు జిల్లా కార్యాలయం (కడియాల హాస్పిటల్ పక్కన) లో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పార్టీ ప్రముఖ నాయకుడు, నరసరావు పేట మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలను శనివారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు, యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట, దర్శి నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో నేరాలు, ఘోరాలు, అత్యాచారాలు 2 లక్షలకు పైగా...!

- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉంది
- మాజీ మంత్రి పీతల సుజాత

మంగళగిరి, మహానాడు:

వైసీపీ పాలనలో 2,04,414 నేరాలు, ఘోరాలు, అత్యాచారాలు జరిగాయని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు.

ఇక్కడి తెలగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వం హననం చేస్తూ అసభ్యకరంగా పోస్టులు పెట్టిన, పెడుతున్న జగన్ ముఠాని వదిలిపెట్టేదిలేదు. వైసీపీ పాపాల పుట్ట బద్దలైంది. ఒక్కొక్క పాము ఆ పుట్టలోంచి బయటికి వస్తోంది. చిన్న చేపల వెనుక ఉన్న పెద్ద తిమింగలాలపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి సుజాత మండిపడ్డారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..

వర్రా రవీంద్ర రెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియాలో చాలా అసభ్యకరమైన పోస్టులు పెట్టాడు. వర్రా రవీంద్ర రెడ్డి వైసీపీ సైకో. ఇలాంటివారు ఇంకా చాలా మంది ఉన్నారు. వర్రా రవీంద్ర రెడ్డి వెనుక ఎవరున్నారో తెలియాలి. వర్రా రవీంద్రరెడ్డికి శాలరీ ఎక్కడి నుంచి వచ్చేదో సమగ్ర వివరాలు సేకరిస్తాం. తప్పక విచారణ జరిపిస్తాం. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చున్న పెద్ద తిమింగలాలను వదిలిపెట్టేది లేదు. జగన్ పాలనతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాల సంఖ్య 25 శాతానికి తగ్గాయి. రాబోయే రోజుల్లో నేరాల సంఖ్య తగ్గించడమే చంద్రబాబు లక్ష్యం. వైసీపీ నాయకులకు కౌంట్ డౌన్ మొదలైంది.

వైసీపీ ఆగడాలు ఇక సాగవు. తప్పు చేసినవారు సప్త సముద్రాల వెనుక దాక్కున్నా సరే బయటికి తెస్తాం, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో జరుగుతున్న నేరాలకు వైసీపీ ప్రభత్వంలో విచ్చలవిడిగా వదిలిన గంజాయి, డ్రగ్స్ కారణం. ఈ పాపం వైసీపీదే. కూటమి పాలనలో ఎవరైనా అసభ్యకర పోస్టులు పెడితే వారికి శిక్ష తప్పదు. వైసీపీ హయాంలో అన్యాయాలకు గురైనవారి కటుంబాలను ఆదుకున్న దాఖలాలు లేవు. రాజమహేంద్రవరంలో 16 ఏళ్ల దళిత బలికపై కొంతమంది నాలుగు రోజులపాటు అత్యాచారానికి పాల్పడి పోలీసు స్టేషన్ ఎదుట పడేసి వెళ్తే కేసులు లేవు. వైసీపీ హయాంలో ఒకటి, రెండు అత్యాచారాలకే ఏదో జరిగిపోయినట్లు టీడీపీ వారు గగ్గోలు పెడుతున్నారని వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడడం



సబబు కాదు.

వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి, కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక సిట్ వేశాం. చాలా స్ట్రిట్ గా ఈ సిట్ పనిచేస్తోంది. జగన్ తన తల్లి, చెల్లిని దారుణంగా ట్రోల్ చేసినా జగన్ స్పందించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నాం. వైసీపీ నాయకులు అసభ్యకరమైన పోస్టులు పెట్టి, మార్ఫింగ్ లు చేసి మహిళల్ని అనేక విధాలుగా అవమానించారు. మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు. వారినెవరినీ వదలిపెట్టేది లేదు, ఎవర్నీ ఉపేక్షించేదిలేదు. అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తప్పక కఠిన చర్యలు ఉంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లా అండ్ ఆర్డర్‌ని స్ట్రీమ్ లైన్‌లో పెట్టి ముందుకు వెళ్తున్నారు. నేడు వైసీపీ నాయకులు సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారు.

వైసీపీ హయాంలో మహిళలపై అనేక దారుణాలు, అత్యాచారాలు, నేరాలు, ఘోరాలు జరిగాయి. వైసీపీ నాయకులు భావ ప్రకటన స్వేచ్ఛ గురించి మట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. నోటి కొచ్చింది మాట్లాడటం, నోటికొచ్చింది రాయటమే వైసీపీ భావప్రకటన స్వేచ్ఛ అనుకుంటోంది. వైసీపీ నాయకులు అనుకున్నది ఇతరులపై రుద్దడం సరికాదు. టీడీపీ నాయకులంతా సత్ సంప్రదాయ కుటుంబాల నుంచి వచ్చినవారే. టీడీపీలో ఉన్న నాయకులంతా విద్యావంతులే. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో వారున్నారు. పార్టీ విధి విధానాల ప్రకారం నడుచుకుంటాం. టీడీపీ నాయకుల గుణగణాల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు.

వైసీపీ నాయకులు ఐదేళ్లపాటు కాలకేయుల్లా ప్రవర్తించారు. మహిళల్ని ఇంతటి దారుణంగా అవమానించే హక్కు వైసీపీ నాయకులకు ఎవరిచ్చారు? ముఖ్యమంత్రి చంద్రబాబు చట్టాలను బలోపేతం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి, టీడీపీ మహిళలు, రాష్ట్రంలోని మహిళలపై చాలా దారుణంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారు. వారిని చట్టపరంగా శిక్షిస్తాం. జగన్ అబద్దాలు మాట్లాడటం కాదు, సాక్ష్యాధారాలతో బయట పెడితే... యాక్షన్ తీసుకుంటాం. వైసీపీ హయాంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున రమ్య అనే మహిళను దారుణంగా చంపేశారు. అది చీకటి రోజు. ఆమె దివ్యాంగురాలు అని కూడా చూడలేదు. మిస్బా అనే మైనార్టీ అమ్మాయిని ఆత్మహత్య చేసుకునేలా చేశారు.

మైదుకూరులో ఓ బీసీ మహిళను అత్యాచారం చేసి చంపారు. అంతర్జాతీయ దినోత్సవం రోజున ఒక విదేశీ మహిళపై అత్యాచారం చేశారు. ఒంగోలులో ఓ దివ్యాంగురాలిని సజీవ దహనం చేశారు. రమ్యని కత్తితో చంపారు. పల్నాడు జిల్లా శివాపురంలో ఓ ఎస్టీ మహిళని ట్రాక్టర్‌తో తొక్కించి చంపారు. ఇలా చెప్పుకుంటూపోతే వైసీపీ హయాంలో జరిగిన నేరాలుఘోరాలు చాంతాడంత అవుతాయి. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉంది.



## త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో సీ ప్లేన్లు

- టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ, మహానాడు:

ఏకకాలంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సమ్మిళితం చేసి ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీర్తి కిరీటంలో సి ప్లేన్ మరో కలికితురాయి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడలోని పున్నమి ఘాట్లో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన "సి ప్లేన్" డెమో ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాంకేతిక విప్లవం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న నిరంతర కృషివలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు.. పరిపాలన సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... ఇప్పటివరకు జలయానం, ఆకాశయానం చేశాం.. ఇవాళ కొత్తగా ద్విగుణీకృతమైన ఉత్సాహంతో జలంతో పాటు ఆకాశంలో వెళ్లటం ప్రారంభిస్తున్నాం.. జల మార్గం ద్వారా ఆకాశ మార్గంలో పయనించే సీప్లేన్ కార్యక్రమాన్ని ప్రారంభించు కోవటం సంతోషంగా ఉంది . ఒక పక్కన విమానయాన శాఖకి, మరోపక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ కి కూడా చాలా గర్వకారణమైనటువంటి అంశంగా భావిస్తున్నాం.

974 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీరం ఉన్న అద్భుతమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. అదేవిధంగా కృష్ణా, గోదావరి, పెన్నా లాంటి సజీవనదులున్న ప్రాంతం



ఆంధ్ర ప్రదేశ్.. అంతేగాక అద్భుతమైన అటవీ సంపద, ప్రకృతి సోయగాలకు చిరునామాగా నిలిచే అరకు వ్యాలీ లాంటి ప్రాంతాలు.. పర్యాటక రంగానికి కావలసిన అన్ని రకాల హంగులున్నటువంటి ఏకైక ప్రాంతం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే.. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన దుర్మార్గ ప్రభుత్వాన్ని చూసాం.. పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించేందుకు, పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, అద్భుతమైన ప్రగతిని చూపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారు. కేంద్రం తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సహకారం తో రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తాం..



## ప్రజల్లో నమ్మకం పెంచేలా వైద్యసేవలు ఉండాలి

- ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, మహానాడు: ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి నిరుపేదలు వచ్చి వైద్యం తీసుకుంటారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా వారికి మెరుగయిన వైద్య సేవలు అందించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి కోరారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండ్‌గా నియమితులయిన డాక్టర్ ఎస్.ఎస్.వి రమణ శనివారం గల్లా మాధవిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రికి నిరుపేదలు అధికంగా వస్తుంటారని, వారి పట్ల వైద్య సిబ్బంది సానుకూల ధోరణితో నడుచుకోవాలని, ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి మెరుగయిన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని, ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## గవర్నర్‌తో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ

అమరావతి, మహానాడు: గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోయే ముందు గవ



ర్నరుతో మంత్రి పయ్యావుల మర్యాద పూర్వకంగా కలిశారు. బడ్జెట్ రూపకల్పన, ప్రభుత్వం ప్రాధాన్యతలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మంత్రి పయ్యావుల ఆయన వివరించారు.

## వైఎస్‌ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా ఉంటాం

- పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి



చిత్తూరు, మహానాడు:


తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేయలేదని ప్రశ్నిస్తున్న ప్రజలపై, వైస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేయాలని దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నదని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక ప్రచారమాధ్యమాలు పెరిగిన దృష్ట్యా ప్రభుత్వ వ్యతిరేక పనులను ఎంతోమంది ప్రసారమాద్యమాలలో ఎత్తిచూపడం సర్వసాధారణ విషయమని ఆయన అన్నారు.

ప్రభుత్వ తప్పిదాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న వైస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలని దోషులుగా చిత్రీకరిస్తూ కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక పనులపై వైస్సార్సీపీ సానుభూతిపరులు పెడుతున్న పోస్టులకంటే టీడీపీ, జనసేన కార్యకర్తలు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వారి కుటుంపై పెడుతున్న దుర్మార్గపు పోస్టులపై పోలీస్ ఏం చర్యలు తీసుకున్నారు? అని భూమన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు వైస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ప్రతిరోజు పెడుతున్న తప్పుడు కేసులకు మేం భయపడం, రోడ్ల బైఠాయించి ప్రతిఘటిస్తామని కరుణాకర రెడ్డి హెచ్చరించారు.

## అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రి

- కేంద్ర సర్కారు గ్రీన్‌సిగ్నల్

అమరావతి, మహానాడు: ఏపీ రాజధాని అమరావతిలో 500 పడకలతో ఈఎస్ఐ ఆస్పత్రి,150 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు కేంద్రం సూత్ర ప్రాయంగా ఓకే చెప్పింది. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రిని తెలంగాణకు కేటాయించడంతో ఏపీ కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు




పంపింది. నిబంధనల మేరకు 10 ఎకరాల కేటాయించాల్సి ఉంటుంది. ఆస్పత్రి నిర్మాణం, నిర్వహణ ఈఎస్ఐ కార్పొరేషన్ కు అప్పగిస్తే రాష్ట్రంపై భారం ఉండదు. తప్పదనుకుంటే ఒప్పంద వ్యయంలో 1/8 వంతు భరించాలి.

## కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు గుర్తింపు

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మహానాడు:

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం రావడానికి అహర్నిశలు కృషి చేసిన అనేకమంది ముఖ్య నాయకులను గుర్తించి కార్పొరేషన్ పదవుల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వడం విశేషమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తొలి జాబితాలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ కి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చి బీసీ యాదవ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అదేవిధంగా బిజెపి చెందిన సీనియర్ నాయకులు లంక దినకర్ కి 20 సూత్రాల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారన్నారు.

రెండవ జాబితాలో కూడా ప్రకాశంకు పెద్దపీట వేశారని, దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన తెలుగు రైతు నాయకుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్టీ విజయంలో ఆయన కృషిని గుర్తించిన కూటమి ప్రభుత్వం ఏపీ ఆగ్రో మిషన్ చైర్మన్గా నియమించారన్నారు. పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజా సమస్యలపై గొంతు చాటిన మార్కాపురానికి చెందిన సీనియర్ నాయకులు జీవి రెడ్డి కి ఫైబర్ నెట్ చైర్మన్ ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఇక యువతలో ఉత్తేజాన్ని నింపి సాఫ్ట్వేర్ ఉద్యోగుల్లో తెలుగుదేశం పట్ల సానుకూలత కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఒంగోలుకు చెందిన పోటపాటి తేజస్వనికి స్టేట్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం యువ మహిళను ప్రోత్సహించడం గా చెప్పవచ్చు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతలను గుర్తించి, గౌరవించారని లక్ష్మి అన్నారు. ప్రకాశం జిల్లాలో కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీవీకే రెడ్డి, పోటపాటి తేజస్విని తో పాటు రాష్ట్రంలో అనేకమంది సీనియర్లకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



గుంటూరులో శనివారం జరిగిన భాష్యం విద్యా సంస్థల డైరెక్టర్ భాష్యం హనుమంతరావు జన్మదిన వేడుకలకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డ్రాగన్ బోట్ గేమ్(వాటర్ స్పోర్ట్స్) నిర్వహణకు చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు అనుకూలమైనది. తిరుపతి జిల్లాలో వాటర్ స్పోర్ట్స్‌ను నిర్వహించాలనే ఉద్దేశంతో శనివారం వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ట్రయల్ రన్ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, సాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి రాయలచెరువును సందర్శించారు.






## వైసీపీలోకి మారలేదని తప్పుడు కేసులతో టీడీపీ కార్యకర్తలకు వేధింపులు!

- పలు సమస్యలపై పోటెత్తిన బాధితులు
- తమకు న్యాయం చేయాలంటూ విన్నపం
- అర్జీలు స్వీకరించిన నేతలు... సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ

**మంగళగిరి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ సమస్యలపై అర్జీదారులు పోటెత్తారు. వారి నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బుచ్చిరాంప్రసాద్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసులు అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలపై అయా అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేశారు.

- వైసీపీలోకి మారకుండా తాము టీడీపీలోనే ఉన్నామని తమపై కక్ష గట్టి అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ఉషశ్రీచరణ్ తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని.. తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించి తమకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల గోవిందు, గొల్ల కృష్ణప్పలు గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- తిరుపతికి చెందిన జి. గజేంద్ర విజ్ఞప్తి చేస్తూ.. తాను నగరంలో టీడీపీ అనుబంధ కమిటీ సెక్రటరీగా పనిచేస్తున్నానని.. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు తనను వైసీపీలో చేరమని ఒత్తిడి చేశారని.. తాను పార్టీ మారకపోవడంతో నాపై అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేశారని.. తప్పుడు కేసులు పెట్టించారని.. వాటివలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని.. వాటిని తొలగించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.
- చిత్తూరు జిల్లా సోమల మండలం పేటఊరు గ్రామానికి చెందిన కె.గోవిందు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని.. తమ భూమికి తప్పుడు రికార్డులు సృష్టించేందుకు అధికారులు సహకరించారని.. తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులు, భూమిని కబ్జా చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకొని తమ భూమిని విడిపించాలని వేడుకున్నారు.
- ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ నున్న గ్రామానికి చెందిన పోతురాజు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం పేదల ఇళ్ల కోసం నవత్నాలలో భాగంగా తమభూమిని తీసుకుని పొలంలో ఉన్న మామిడి చెట్లను నరికి ఎటువంటి పరిహారం ఇవ్వకుండా తమను మోసం చేసిందని.. తమకు దయచేసి పరిహారం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.
- అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలానికి చెందిన రమణమూర్తి విజ్ఞప్తి చేస్తూ.. తన పొలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని దానిపై ప్రశ్నిస్తే దాడులు చేసి పరుష పదజాలంతో తిడుతున్నారని. కబ్జాపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని... దయచేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం దర్బలమిట్టకండ్రిక గ్రామానికి చెందిన పీలా రవీంద్ర విజ్ఞప్తి చేస్తూ.. తన అన్న గుండెపోటుతో.. వదిన కరోనాతో మరణించారని.. వారి కూతురు దివ్యాంగురాలని.. వారసత్వంగా మరణించిన తల్లిదండ్రుల నుండి పాపకు రావాల్సిన ఆస్తిని ఆన్ లైన్ లో ఇతరుల పేరుమీదకు మార్చారని.. దాన్ని సరిచేసి దివ్యాంగురాలైన 12 ఏళ్ల పాపకు న్యాయం చేయాలని రవీంద్ర విన్నవించారు.
- కాకినాడ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శానటరి అటెండర్ కమ్ వాచ్ మెన్ గా పనిచేసిన తమకు మే 2021 నుండి.. అక్టోబర్ 2021 వరకు ఐదు నెలల 10 రోజుల జీతం ఆగిపోయిందని.. ఆగిపోయిన జీతంఇప్పించి ఆదుకోవాలని తేటగుంట, రాజపూడిలకు చెందిన బాధితులు వేడుకున్నారు.
- ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం దర్శి గ్రామానికి చెందిన శీలం బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తాను కొనుగోలు చేసిన భూమిని తనకు తెలియకుండా ఫ్లాట్స్ పెట్టి అమ్ముకున్నారని.. ఈ మోసానికి పాల్పడిన పంటా సుబ్బారావు అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
- కృష్ణా జిల్లా బాపులాపడు మండలం కోడూరుపాడు శోభనాద్రిపురం, మంగలికుంట చెరువు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. ఇరిగేషన్ శాఖకు సంబంధించి మంగళికుంట చెరువును కొంతమంది ఆక్ర మించుకుని వరి, పామాయిల్ సాగుచేస్తున్నారని.. దీంతో చెరువుపై ఆధారపడి సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దయచేసి చెరువులోని ఆక్రమణలుతొలగించాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు విన్నవించారు.
- అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. మండలంలోని కర్రివానిపాలెం గ్రామ పంచాయతీ లోని నక్కల చెరువులో ఆక్రమణలు తొలగించి రైతులను ఆదుకోవాలని అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా పర్చూరు మండలం బొట్ల అగ్రహారానికి చెందిన కారంచేటి ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. గోరంట్ల రామానాయుడు అనే వ్యక్తి వైసీపీ నేతల అండదండలతో దేవస్థానం భూమిని ఆక్రమించి తన ఇంటి గోడను కూల్చేందుకు యత్నిస్తున్నాడని.. తన ఊరు సర్పంచ్ పోలీసులతో బెదిరిస్తున్నాడని.. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.








## కూటమి సర్కారుకు దేవుడి ఆశీస్సులు మెండు!

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**ఎ.కొత్తపాలెం, మహానాడు:** రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతుతో పాటు దేవుడి ఆశీస్సులు కూడా మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సంక్షేమ ఫలాలు అందుకుంటున్న కోట్లాది మంది ప్రార్ధనలు, అవ్వాతాతల దీవెనలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి దైవబలాన్ని మరింత పెంచుతున్నాయన్నారు. వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెంలో శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావుతో కలిసి జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఆలయంలో స్వామి, అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ధ్వజస్తంభం, వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనాలు పొందారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రజాబలంతో పాటు దేవుడి దీవెనలు బావుండబట్టే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతోందని, రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెట్టుబడులు, కేంద్రం నుంచి నిధులు, పెండింగ్ సమస్యలు అన్నింటిలో సానుకూల ఫలితాలు చూస్తున్నామన్నారు.

## మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దు

- సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- ఇటీవల 25వేల కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులకు హోంమంత్రి ప్రశంసలు
- నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అవసరం
- డీజీపీ కార్యాలయం,జిల్లాల పోలీస్ స్టేషన్లలో సోషల్ మీడియా సెల్ ఏర్పాటుకు అడుగులు
- ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లు, కోర్టుల ద్వారా బాధితులకు త్వరగా న్యాయం
- సోషల్ మీడియాలో అశ్లీల పోస్టులతో పేట్రేగిపోతే అరెస్టులు తప్పవు
- బాధితులు, కుటుంబాలకు ధైర్యమిచ్చేలా కఠిన చర్యలకు హోంమంత్రి ఆదేశం
- జిల్లాలలో ప్రజలను సీసీల పరిధిలోకి తెచ్చేలా డ్రైవ్ లు నిర్వహించాలి
- పోలీసు ఉన్నతాధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష

**అమరావతి,మహానాడు:** మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారు లను ఆదేశించారు. మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి అనిత అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు.




ఇలాంటి కేసులలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లు, కోర్టుల ద్వారా బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఛార్జీషీట్లు వేయడం, నిందితుల అరెస్ట్ లలో జాప్యం లేకుండా చేసి నేరాలను నియంత్రించడంపై శ్రద్ధ వహించాలన్నారు. ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల యాంటి నార్కొటిక్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమంగా రవాణా చేస్తున్న 25,251 కేజీల గంజాయిని పట్టుకోవడాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి ప్రశంసించారు. ఈ కేసులో 373 వాహనాలను స్వాధీనపరచుకోవడం, 2,237 మంది నిందితులను గుర్తించడంలో కృషిని మెచ్చుకున్నారు.

ఒడిషా సహా రాష్ట్ర సరిహద్దుల్లో జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాని అదుపు చేయడం కోసం టాస్క్ ఫోర్స్ ని మరింత కట్టుదిట్టంగా తీర్చిదిద్దాలన్నారు. డ్రగ్స్ మూలాలున్న ప్రతి కేసుపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పదే పదే గంజాయి రవాణాకు పాల్పడే వారికి ఒక గట్టి హెచ్చరికలా చర్యలుండాలన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. అసభ్య పదజాలం, మహిళలు చెప్పుకోవడానికి కూడా వీలుపడని అశ్లీల పోస్టులతో పేట్రేగిపోతున్నకొందరిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇంకా కొంతమందికి నోటీసులు ఇచ్చినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు.


ప్రత్యేక పోలీస్ చట్టాలను ప్రయోగించి ఇకపై సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా వేదికగా పేట్రేగిపోతున్న చీడపురుగుల్లా వ్యవహరించేవారికి బుద్ధిచెప్పేలా కూటమి ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం దిశగా చిత్తశుద్ధితో ముందుకెళుతోందన్నారు.

డీజీపీ కార్యాలయం సహా ప్రతి జిల్లాలో సోషల్ మీడియా సెల్ లను ఏర్పాటు చేసి బాధితులకు అండగా ఉండేలా చర్యల దిశగా అడుగులు వేస్తామన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హోంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం చేయాలని కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిష్కరించాలన్నారు.

ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయడంలో పోలీసులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఎన్నో ఇబ్బందులు, కష్టాలతో న్యాయం చేస్తారని పోలీసుల దగ్గరకు వచ్చే బాధితులకు స్వాంతన కలిగే విధంగా ఎప్పటికప్పుడు చర్యలుండాలని ఆమె పేర్కొన్నారు. అన్ని జిల్లాలలో సీసీ కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా అన్ని ప్రాంతాలను సీసీ కెమెరాల పరిధిలోకి తేవడానికి చర్యలు చేపట్టాలన్నారు.

హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. దర్యాప్తు జరుగుతున్న కేసులు సహా కీలక, సున్నితమైన కేసులలో వేగం, జవాబుదారీతనంతో ముందుకెళతామన్నారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, అదృశ్యమైన కేసుల ఛేదన దిశగా మరింత శ్రద్ధ పెడతామన్నారు. జిల్లాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం, ప్రజలను వాటి పరిధిలో నిఘా పెట్టి నేరాల నియంత్రణలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

హోంమంత్రి అనిత అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ ఏడీజీ లడ్డా, సీఐడీ ఏడీజీ రవిశంకర్, యాంటి నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ,లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.



కర్నూలులో ఏపీ ఫైబర్‌నెట్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏపీ ఫైబర్ నెట్ ఎండీ కె. దినేష్ కుమార్



## జగన్ ముందు తన బుద్ధిని మార్చుకోవాలి

- ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మహానాడు:** వైసీపీ అధినేత జగన్ ఎన్నికల ముందు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు స్థాన చలనం కల్పించి ప్రజలను మభ్యపెట్టాలన్న ఆలోచనలకు రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టి, అవినీతి వైసీపీ ఎమ్మెల్యేలను ఇంటికి పరిమితం చేశారని, ఈ విషయాన్ని వైసీపీ అధినేత జగన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి హితవు పలికారు. గుంటూరులో రెండు నియో జకవర్గాలకు ఇన్‌ఛార్జిలను ప్రకటించటంపై ఎమ్మెల్యే స్పందిం చారు. తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాధవి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం అండ చూసుకొని, ఇష్టానుసారంగా దోచుకొని తిని, ప్రజల మీద దౌర్జన్యాలకు పాల్పడి డబ్బుతో గెలిచేయవచ్చు అనే అవివేకంతో పోటీ చేసిన ఎమ్మెల్యేలకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో తత్వం బోధపడిందని మాధవి అన్నారు. తమకు వైసీపీలో రాజకీయ జీవితం ఉండదన్న ఆలోచనకు వైసీపీ నేతలు వచ్చారని, పార్టీని వీడేందుకు సిద్ధమయిన వారిని కాపాడుకోవటం కోసం నేడు వారికి పూర్వపు నియోజకవర్గానికి పంపిస్తే, వారిని ప్రజలు తిరిగి ఆదరిస్తారు అనుకోవటం అవివేకం అన్నారు. ముందు జగన్ రెడ్డి తన ఆలోచన విధానాలు మార్చుకోవాలని, తమను గెలిపించిన ప్రజల కోసం అసెంబ్లీకి జగన్ రెడ్డి, ఎమ్మెల్యేలు రావాలన్న బాధ్యత కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆమె మండిపడ్డారు. జగన్ రెడ్డిని నమ్ముకొని ఇలా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. గతంలో వైసీపీ సామాన్య కార్యకర్త మొదలు కొని మంత్రుల వరకు ఇష్టానుసారంగా నోరుపారేసుకొని సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా పోస్టు పెట్టిన వారికి మద్దతుగా వైసీపీ నేతలు, గుంటూరు ఎస్పీని కలవటం చూస్తే, నిస్సుగుగా నీచ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లిందని, ప్రజలు వారిని అసహ్యించుకుంటున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024 ||

# అంకితభావంతో పనిచేసేవారికి ప్రాధాన్యం

◆ టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్




గుంటూరు, మహానాడు: తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కోసం కష్టపడి, అంకితభావంతో పనిచేసేవారికి తగిన ప్రాధాన్యత, సముచిత స్థానం దక్కుతుందని ఆ పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నన్ను నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బిజెపి నాయ కురాలు పురందేశ్వరికి, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

సర్పంచ్ స్థాయి నుంచి ఈ స్థాయికి చేరుకుంటానని అసలు ఊహించలేదన్నారు. నాకు పదవి వస్తుందని ఊహించలేదు. టీవీలో చూసి నేనే ఆశ్చర్యపోయానన్నారు. చంద్రబాబు నాయుడు ని నమ్ముకుని పార్టీకోసం పనిచేస్తే ప్రతి ఒక్క నాయకుడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగోపు నాగేశ్వరరావు, కొండెపు శేఖర్ యాదవ్, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీను, బొక్కిసమ్ శివరాం,షేక్ హనీఫ్, మేకల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి చావును కోరుకోవడం ఎంత వరకు సమంజసం?

◆ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్,మహానాడు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరి చావును కోరుకోవడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే టీవీలు బంద్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రదాత కేసీఆర్పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు శోచనీయమని, సభ్య సమాజానికి సీఎం ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలని నిలదీశారు. తన పుట్టినరోజు నాడు కూడా సీఎం, కేసీఆర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోయాడని విమర్శించారు. దీనిని బట్టే కేసీఆర్ అంటే ఎంత భయమో తెలుస్తోందన్నారు.

## మోదీ వ్యాఖ్యలను బీజేపీ నేతలు ఒక్కసారైనా ఖండించారా?

◆ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఇక్కడి బీజేపీ నేతలు ఒక్కసారైనా ఖండించారా? కులగణనకు బీజేపీ అనుకూలమా? వ్యతిరేకమా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. సామాజిక మార్పు తీసుకు రావడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వే చేపడుతోందని స్పష్టం చేశారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం గోప్యంగా ఉంటుందని హామీ



ఇచ్చారు. ఇప్పుడు ఏ ఎన్నికలు ఉన్నాయో చెప్పాలని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? చెప్పాలని నిలదీశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.

బీజేపీ... బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కులగణనపై బీజేపీ నేతల వ్యాఖ్యల పట్ల బలహీనవర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రయోజనం కోసమే కులగణన చేపడుతున్నట్లు బీజేపీ నేత లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

## టీడీపీలో రూ.100 సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా

◆ నియోజక వర్గ బాధ్యుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

పుట్టపర్తి, మహానాడు:

దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ)లో క్రియాశీలక కార్యకర్తలను ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ పుట్టపర్తి కార్యాలయంలో



శనివారం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంపై మాజీ మంత్రి పల్లె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీకి కంచు కోటగా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. పల్లె సింధూర గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు.

సభ్యత్వం రికార్డు స్థాయిలో నమోదుచేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి బుక్కపట్నం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో మహారుద్రాభిషేకం

◆ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, మహానాడు:

కార్తీకమాస పుణ్యదినాల్ని పురస్కరించుకుని ఆదివారం వినుకొండలో మహారుద్రాభిషేకం నిర్వహించబోతున్నట్టు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు భారీ ఎత్తున జరగబోతున్న ఆ కార్య క్రమంలో అందరు పాల్గొనాలని ఆయన కోరారు. జ్ఞాన ప్రసన్న స్వామీజీ, అమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆశీస్సులు సహకారంతో ఈ వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శనివారం పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహారుద్రాభిషేకంలో భాగంగా శంఖ, డమరుఖ, ఘంటానాదాలతో విశేష పూజలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. భారీస్థాయి శివలింగం ఏర్పాటు, మహారుద్రాభిషేకం ఇవన్నీ కనులవిందుగా ఉండబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం గుంటూరు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు, అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ వారికి మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు.










# వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం

◆ ఈ వృత్తిని చాలెంజ్‌గా తీసుకోవాలి

◆ విద్యార్థులు పాజిటివ్‌గా ఆలోచించాలి

◆ మెడికల్ కాలేజీ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని

మంగళగిరి, మహానాడు:

ప్రజలకు సేవ చేయడానికి దేవుడు ఎంపిక చేసుకున్న సాధనాలే వైద్యులు. అది ఒక్క వైద్యులకు మాత్రమే దక్కిన గౌరవం. ప్రతి రోగి బాధను తన బాధగా భావించగలిగిన నాడు ఒక్క తప్పు కూడా జరగదని రూరల్ డెవలప్మెంట్, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై మెడికల్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని శనివారం పాల్గొని మాట్లాడారు.

దేశంలో అత్యున్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువ మంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులకు టైమ్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, టైమ్‌ని మనం మేనేజ్ చేయగలిగితే విజయం వరిస్తుందని, లేదంటే టైమే మనల్ని మేనేజ్ చేస్తుందని పేర్కొన్నారు. తాను తొలిసారి మెడికల్ కాలేజీలో అడుగుపెట్టినప్పుడు అది ఒక ఛాలెంజ్‌గా భావించానని పెమ్మసాని గుర్తు చేసుకున్నారు.

న్యూ బేసిక్ ఆఫ్ స్టడిబుల్ అవసరమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధికారులతో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలోనే క్రీడాభివృద్ధి

◆ పూతలపట్టు శాసన సభ్యుడు మురళీమోహన్

పూతలపట్టు, మహానాడు:

పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 68వ రాష్ట్ర స్థాయి అండర్ -17 కుస్తీ పోటీలను పూతలపట్టు శాసన సభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శనివారం ప్రారంభించారు. యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

క్రీడాకారుల పట్ల బాధ్యతతో వారిని ప్రోత్సహిస్తోందని గుర్తు చేశారు. యాదమరి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను, నాయకులను ఆయన అభినందించారు.

విద్యార్థులకు క్రీడాలు చాలా అవసరమని, యాదమరి మండలంలో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే క్రీడాకారులు



ఉన్నారని తెలిసిందన్నారు. వెంటనే యాదమరిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవకాశం లేకపోయినా చొరవ చూపి రెజ్లింగ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమరి



మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, నాయకులు అమరనాథ్ నాయుడు, చిత్రా నాయుడు, చిట్టిబాబు నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడటమేనా ఇందిరమ్మ రాజ్యమంటే?

◆ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడి తీవ్రంగా ఖండించిన కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:

దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా పోలీసులు విచక్షణరహితంగా దాడి చేస్తారా? ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడటమేనా ఇందిరమ్మ రాజ్యమంటే? ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగానీ దద్దమ్మ రేవంత్ సర్కార్... అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతికి తెరలేపింది. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు ఓవరాక్షన్ చేస్తే...మేము వచ్చాక తప్పకుండా మిత్తితో చెల్లిస్తాం.

కౌశిక్ రెడ్డి అంటే ఈ సీఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది. ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తున్న కౌశిక్ రెడ్డి పై రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడు. మొన్న ఈ మధ్యనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే గాంధీతో గుండాగిరి చేయించి, కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. అయినా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిపై ఈసారి పోలీసుల ద్వారానే రేవంత్ రెడ్డి దాడి చేయించాడు.

ప్రశ్నిస్తే భయపడి దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని



ఎప్పుడూ చూడలేదు.కౌశిక్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులెవరు భయపడారు.

కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. అదే విధంగా పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలి.





# దర్శిలో ఘనంగా మంత్రి రవికుమార్, రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

◆ ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మి, లలిత్ సాగర్

దర్శి, మహానాడు:

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) స్థానిక కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ నేత, నరసరావుపేట పార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పార్టీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం రమేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు పిడతల నేమిలయ్య, దొనకొండ, కురిచేడు దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలోని వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ నేత



కడియాల రమేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సైకిళ్ళను గొట్టిపాటి భరత్ అస్సిట్ సంస్థ సహకారంతో సమకూర్చగా, దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి, సైకిళ్ళను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్, రమేష్ పంపిణీ చేశారు.

ముండ్లమూరు మండలంలోని దాసరి లతానీయులు (చింతలపూడి), రావి కోటేశ్వరరావు (శంకరాపురం), తాళ్లూరు మండలంలోని బొజ్జ యోనేష్(నాగంబొట్ల పాలెం), బొజ్జ నరసయ్య(నాగంబొట్ల పాలెం)లకు సైకిళ్ళను పంపిణీ చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024 ||



## చట్టం దృష్టిలో అందరూ సమానులే...

◆ ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు, మహానాడు:** చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరికీ రాచ మర్యాదలు ఉండవని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన మీడియా సమావేశంలో అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రిమాండ్ నిందితుడు బోరుగడ్డ అనిల్ కుమార్‌కు కల్పించిన వసతుల గురించి ఎస్పీ వివరణ ఇచ్చారు. అనిల్ కుమార్‌ను అరెస్టు చేసిన తరువాత వైద్య పరీక్షల నిమిత్తం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ అతనికి గ్యాస్ సమస్య, శ్వాస కోశ సమస్య, వరిబీజం సమస్య ఉందని వైద్యులకు చెప్పామని, కేసుల విచారణ నిమిత్తం మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీ కొరకు న్యాయస్థానాన్ని అనుమతి కోరామన్నారు. పోలీస్ కస్టడీకి అప్పగించే సమయంలో అదే విషయాన్ని అతను జిల్లా న్యాయస్థానం ముందు చెప్పగా వారు నిందితుడు పడుకోడానికి కనీస వసతులు అందజేయాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు కనీస వసతులు కల్పించామే తప్ప ఎటువంటి రాచ మర్యాదలు చేయలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామని, పోలీస్ అధికారులు, కోర్టు వారి ఉత్తర్వులను ఉల్లంఘించి, ఇంకా ఏవైనా సౌకర్యాలు కల్పించినట్లు తేలితే వారిపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## రేవంత్ రెడ్డి దళిత ద్రోహి

◆ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్,మహానాడు:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడి అమానుషం. దళిత బంధు సాయం ఏమైందని అడిగితే ఎమ్మెల్యే అని చూడకుండా కౌశిక్ రెడ్డి పై పోలీసులు దాడికి దిగుతారా? సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో కౌశిక్ పై దాడి జరిగింది. రేవంత్ రెడ్డి దళిత ద్రోహి. కౌశిక్ రెడ్డికి ఏదైనా జరిగితే సీఎం దే భాద్యత. కౌశిక్ రెడ్డికి దళిత సమాజం అండగా ఉంటుంది. దళిత బంధు లబ్దిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలి.

## అమరావతి పర్యాటక రంగానికి సీ ప్లేన్ ఒక మణిహారం

◆ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ, మహానాడు:** అధికారంలోకి వచ్చిన నాలుగైదు నెలల్లోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వరల్డ్ రికార్డ్స్ సృష్టించి రాష్ట్రానికి గిన్నిస్



బుక్ లో చోటు దక్కే విధంగా కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతం. సీఎం చంద్రబాబు విజనరీలో భాగంగా అమరావతి రాజధాని ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రారంభించిన సీ ప్లేన్ విజయవాడకి ఒక మణిహారం అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీ తీరాన విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీ ప్లేన్స్ ప్రాజెక్టుతో విజయవాడ శ్రీశైలం మధ్య ఆధ్యాత్మిక బంధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో అందుబాటులోకి రాబోయే సీ ప్లేన్ ద్వారా భక్తులు ఒకే రోజులో అమ్మవారి దర్శనం, శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి పాల్గొన్నారు.

## వీఆర్‌కు అరండల్‌పేట సీఐ !

**గుంటూరు, మహానాడు:** బోరుగడ్డ అనిల్ రాచమర్యదల ఘటనలో పోలీస్ ఉన్నతాధికారులు ఓ సీఐపైనా చర్యలు తీసుకున్నారు. అరండల్ పేట సీఐ కుంకా శ్రీనివాసరావును వీఆర్‌కు పంపించారు. ఈ మేరకు గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠీ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు.



# రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని బాబు రాత్రింబవళ్లు పనిచేయిస్తున్నారు

- ◆ 180 టీఎంసీల నీళ్లను ఏపి అక్రమంగా కృష్ణా బేసిన్ నుండి తరలించుకు పోయింది
- ◆ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందా ?
- ◆ ముఖ్యమంత్రి మీద బజారుభాష మాట్లాడడం సిగ్గుచేటు
- ◆ కేసులు పెడతాం అంటే నోరు మూసుకుని కూర్చోం
- ◆ కేసీఆర్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు, రాష్ట్రంలో బీజేపీ వ్యవహరిస్తున్న తీరు, కాంగ్రెస్ హామీలపై నిలదీసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయ మంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నాడు. ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయకుండా బీజేపీ కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా కాపాడుతున్నది. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500 బోనస్ కోసం బీజేపీ నేతలు, 8 మంది ఎంపీలు ఎందుకు ప్రశ్నించడం లేదు? ప్రతిపక్షంగా ప్రజల కోసం నిలదీస్తూనే ఉంటాం. కేసీఆర్ మీద, కేటీఆర్ మీద, బీఆర్ఎస్ నేతల మీద, వేల మంది మీద కేసులు పెడతాం అంటే నోరు మూసుకుని కూర్చోం. నిందలు మీరే వేసి, కేసులు మీరే పెట్టి, విచారణ మీరే చేసి, శిక్షలు మీరే వేస్తారా ?

ఈ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందా ? మేము చూస్తూ కూర్చుంటామా? మీకేదో అధికారం శాశ్వతంగా ఇచ్చినట్లు, మమ్మల్ని శాశ్వతంగా ఓడించినట్లు భావిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు చలిచీమలే విషసర్పాన్ని సంహరిస్తాయి. కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తానన్న రేవంత్.. కేసీఆర్ కట్టించిన ఆలయంలోనే పుట్టినరోజున స్వామిని దర్శించుకున్నాడు.

ముఖ్యమంత్రి స్థాయిని దిగజారుస్తున్న రేవంత్.ప్రజల కోసం పాటు పడాల్సిన వ్యక్తి నిత్యం కేసీఆర్ ను దుర్భాషలాడడమే పనిగా పెట్టుకున్నాడు.వెయ్యేళ్లయినా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కేసీఆర్ ను ప్రజానీకానికి గుర్తు చేస్తుంది. ఒక ముఖ్యమంత్రి ప్రతి రోజూ మాజీ ముఖ్యమంత్రి మీద బజారుభాష మాట్లాడడం సిగ్గుచేటు



పాలమూరు బిడ్డవై ఉండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 11 నెలలుగా పడావుగా పెట్టావు. ఒక్క రోజు కూడా దానిని సందర్శించడం, సమీక్ష చేయడం చేయలేదు. నిజంగా చర్యలు తీసుకొని ఉంటే ఈ పాటికి జలాశయాలలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేది. 90 శాతం పూర్తయిన ప్రాజెక్టు పనులను కొనసాగించక పోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాలను తరలించుకు పోవడానికి రాయలసీమ ఎత్తిపోతలతో ఏపీ వేసిన ఎత్తుగడలను అడ్డుకున్నాం.

జగన్ మొదలు పెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేయిస్తున్నారు. జగన్ మొదలు పెట్టాడని దానిని ఆపలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్కార్ నిర్లక్ష్యంతో , 180 టీఎంసీల నీళ్లను ఏపి అక్రమంగా కృష్ణా బేసిన్ నుండి తరలించుకు పోయింది. కానీ రేవంత్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు నిలిపివేసి పాలమూరు రైతుల హక్కులను కాలరాస్తున్నారు.

రైతుబంధు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వకుండా, ఇప్పటి వరకు కనీసం 10 శాతం కొనుగోళ్లు చేయకుండా రైతులను ప్రభుత్వం వేధిస్తున్నది. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, పెన్షన్ల ఊసును ప్రభుత్వం ఎత్తడం లేదు .? విద్యార్థులకు ఇచ్చిన హామీలు గోవిందా. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 11 నెలలు గడిచినా వాటి ఊసెత్తడం లేదు.

గ్యారంటీల పేరుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. ఆఖరుకు ఉద్యోగులను కూడా మోసం చేశారు. ప్రజలకిచ్చిన హామీల మీద, బాధితుల తరపున ప్రశ్నించడం ప్రతిపక్షంగా మా బాధ్యత. కానీ సీఎం స్థానంలో ఉంటూ ఏకపక్షంగా ఆరోపణలు చేయడం, దూషించడం పరిపాటిగా మారింది. యాసంగి వస్తున్నా ఎరువులకు సంబంధించిన ప్రణాళిక లేదు.బీఆర్ఎస్ హయాంలో ఈ సమయానికి లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచేది.

ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 వేల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ లేదని వ్యవసాయ శాఖ చెబుతుంది. పత్తికి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర ఉండగా రైతులకు రూ. 5 వేల నుండి రూ.6 వేలకు మించి మద్దతు ధర లభించడం లేదు. గుజరాత్ లో పత్తికి మద్దతుధరకు అదనంగా క్వింటాలుకు రూ.500 ఇచ్చి కొంటున్నారు. ఇక్కడ 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా మద్దతు ధర ఇప్పించినా చేతకాదు. గుజరాత్ లో బుల్లెట్ ట్రైన్ కోసం నిర్మిస్తున్న వంతెన కూలి పలువురు మృత్యువాత పడ్డారు. ప్రధాని ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి కూలి 132 మంది చనిపోయారు .. బీహార్ లో 5 వంతెనలు రోజుల వ్యవధిలో కూలిపోయాయి.కానీ కాంగ్రెస్ దీని గురించి మాట్లాడడం లేదు.

కాళేశ్వరం ఎత్తిపోతల అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 20 లిఫ్టులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల కాలువలు, 140 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు. మేడిగడ్డలో 90 పిల్లర్లలో కుంగిన మూడు పిల్లర్ల మీద రాజకీయం చేస్తూ కాళేశ్వరం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు .. దానిని సరిచేసేందుకు చొరవ తీసుకోవడం లేదు.కాంగ్రెస్, బీజేపీ మోసాలను తెలంగాణ సమాజం గ్రహిస్తున్నది. కాంగ్రెస్ నేతల మాదిరిగా బూతులు మాట్లాడి మా స్థాయిని దిగజార్చుకోం.

# హర్యానా ఎన్నికలకు తెలంగాణ డబ్బులు

- ◆ మహారాష్ట్రలో జరిగే ఎన్నికలకు తెలంగాణ నుండి డబ్బులు
- ◆ హైడ్రా పేరుతో బిల్డర్ల నుండి డబ్బులు వసూలు
- ◆ అదానీ ద్వారా ఢిల్లీలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు తెలంగాణ డబ్బులు
- ◆ బండి సంజయ్‌కు జ్ఞానం లేదు
- ◆ మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్ చేసే వరకు రాజకీయ పోరాటం
- ◆ ఎమ్మెల్యే కె .పి .వివేకానంద, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు డా .ఎర్రోళ్ల శ్రీనివాస్ ,మేడె రాజీవ్ సాగర్

**హైదరాబాద్,మహానాడు:** రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు దిగజారుతోంది. తెలంగాణలో డబ్బును దోచుకొని ఏఐసీసీకి పంపిస్తోంది. తెలంగాణను బంగారు బాతులా కాంగ్రెస్ అధిష్టానం ఉపయోగించుకుంటుంది. హర్యానా ఎన్నికలకు తెలంగాణ నుండి డబ్బులు పంపించారుమహారాష్ట్రలో జరిగే ఎన్నికలకు తెలంగాణ నుండి డబ్బులు వెళ్తున్నాయి. బిల్డర్లను,వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు

రేవంత్ రెడ్డి తనఇంటి నుండే కార్యకలాపాలను నడిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లోనే ప్రాజెక్టుల అంచనాలు తయారు అవుతున్నాయి. డబ్బులు వచ్చే వాటిపైన రేవంత్ రెడ్డి దృష్టి సారించారు.హైడ్రా పేరుతో బిల్డర్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ దేశంలో ఎక్కడ పోటీ చేసినా తెలంగాణ నుండి డబ్బులు పంపిస్తున్నారు. సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు జరిగితే ఏజెన్సీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?సుంకిశాల ప్రాజెక్టు ఏజెన్సీని ఎందుకు ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టడం లేదు? మెగా కృష్ణారెడ్డి కంపెనీని రేవంత్ రెడ్డి ఈస్ట్ ఇండియా కంపెనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసే అవినీతిని బయటపెడతాం.

మెగా క్రిష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్ చేసే వరకు రాజకీయ పోరాటం చేస్తాం. కులగణన సర్వేపై ఎలాంటి చర్చలేదు.



కాలగణనలో అవసరం లేని సమాచారం అడుగుతున్నారు. సర్వే బీసీ కులగణన చేస్తున్నట్లుగా లేదు. ఉన్న పథకాలు పోతాయని ప్రజలు భయపడుతున్నారు. కేసీఆర్ ఒక్కటే రోజు సమగ్ర కుటుంబ సర్వే చేశారు.

కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేను రేవంత్ రెడ్డి వ్యతిరేకించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే సర్వేపై అనుమానాలు ఉన్నాయి. 11 నెలల్లో ఒక్క మంచి పని రేవంత్ రెడ్డి చేయలేదు. కేసులు పెడతామని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు కేసులకు బిఆర్ఎస్ పార్టీ భయపడదు. రాహుల్ గాంధీ ఆదానీ,మోదీని డబుల్ ఇంజిన్ సర్కార్ అన్నారు.రేవంత్ రెడ్డి ఆదానీ ద్వారా బీజేపీకి దగ్గర అయ్యారు. తెలంగాణ భూములు

ఆదానీకి కట్టబెడుతున్నారు. అదానీ ద్వారా తెలంగాణ డబ్బులు ఢిల్లీలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు వెళ్తున్నాయి.

బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే సోయి మర్చిపోయారు. బండి సంజయ్ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయారు.మోడీ ఫోటోతో బండి సంజయ్ రెండు సార్లు ఎంపీ అయ్యారు. బండి సంజయ్ రేవంత్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నారు. బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డిని బండి సంజయ్ కాపాడుతున్నారు.

రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల పొత్తుతో ప్రభుత్వం నడుస్తోంది.రేవంత్ రెడ్డి రాష్ట్రం మొత్తం తిరిగి బీజేపీ ఎంపీలను గెలిపించారు.బండి సంజయ్ రెండు సార్లు ఎంపీగా గెలిచి ఏం చేశారు? బండి సంజయ్‌కు జ్ఞానం లేదు

మేము అవినీతి చేస్తే కేంద్రంలో అధికారంలో ఉండి మీరు ఏం చేశారు?కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 33 శాఖలపై విచారణ చేశారు ఏం తేల్చారు? కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు అధికారం ఉంది. ఎందుకు

బయటపెట్టడం లేదు? రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీని ఎందుకు బీజేపీ ప్రశ్నించడంలేదు?

రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీని ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బీజేపీ ఎంపీలు కాపాడుతున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు ముడుపులు ముడుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ లేకపోతే పొంగులేటికి రాజకీయ భిక్ష లేదు. కేసీఆర్,కేటీఆర్ పొంగులేటికి రాజకీయ భిక్ష పెట్టారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా బిఆర్ఎస్ పార్టీని ఏం చేయలేదు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం. దొంగ కేసులు పెట్టి ఇరికించాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు ఏం చేతకాదు.

# మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర

- ◆ రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా?
- ◆ మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా.?
- ◆ మోదీని ఎదిరించే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు
- ◆ మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారు
- ◆ కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదు
- ◆ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు కావడానికి డబ్బులు ఇచ్చారని కోమటిరెడ్డి అన్నారు
- ◆ బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,మహానాడు:** నిన్న యాదగిరిగుట్టలో రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వాళ్ళ లెక్క కేసీఆర్ పై మాట్లాడారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారు.పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్సాధించారు. కేసీఆర్ పదేళ్లు సీఎంగా,ఒక సారి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడి నట్లు గల్లీ రౌడీలు కూడా మాట్లాడరు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.కాలకేయుడిలా రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి మాట్లాడారు.

రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని భాదతో మాట్లాడినట్లు ఉన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి ఉన్నారు. రియల్ ఎస్టేట్పూర్తిగా నాశనం అయింది. జీవో 29 తో బీసీ,ఎస్సి,ఎస్టీలకు అన్యాయం చేస్తున్నారు. మూసీ అభివృద్ధి చేయవద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా.? డీపీఆర్ లేకుండా ఇళ్లను కూలుస్తున్నారు

మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టును అదానీ,మెగా క్రిష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా? మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా? పది నెలల్లో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టని విధంగా రేవంత్ రెడ్డిని ప్రజలు తిడుతున్నారు.

పాదయాత్ర ద్వారా మూసీ అభివృద్ధితో ఏం జరుగుతుందో ప్రజ లకు చెప్పు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టు కున్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారు. మోదీని ఎదిరించే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు.

కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలి



రాజకీయాలను రేవంత్ రెడ్డి మురికిగా మారుస్తున్నారు. కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదు. 20 ఏళ్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా? నల్గొండ జిల్లాలో బీసీ,ఎస్సి నాయకులను ఎదగకుండా చేశారు.రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు కావడానికి డబ్బులు ఇచ్చారని కోమటిరెడ్డి అన్నారు.

జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా? కోమటిరెడ్డి తెలంగాణ కోసం దొంగ దీక్ష చేశారు. కాంట్రాక్టు బిల్లుల కోసం కిరణ్ కుమార్ రెడ్డితో కోమటిరెడ్డి కుమ్మక్కు అయ్యారు. రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి సంకర జాతి భాష మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీ భాష ఇది కాదు రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి!

కాంగ్రెస్ ఇంచార్జి దీపా దాస్ మున్షీ ఏం చేస్తున్నారో తెలియడం లేదు.నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ లేకుండా చేసింది కేసీఆర్. మూసీ పేరుతో రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతిని ఎండగడతాం. దామగుండం ఫారెస్ట్ ను మోదీకి రేవంత్ రెడ్డి కట్టబెట్టారు.



## రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో బిఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, మహానాడు:** బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మూసి ప్రక్షాళన పేరుతో అసభ్య పదజాలంతో దూషించి, ముక్కలు ముక్కలుగా చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బిఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ దాసోజు శ్రవణ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్ గౌడ్, రాష్ట్ర నాయకులు కడారి స్వామి యాదవ్, రఘురాం, రాజు తదితరుల ప్రతినిధి బృందంతో కలిసి పిర్యాదు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 10, నవంబర్ 2024 ‖















# ఏపీకి ఆక్సిజన్ అందించింది ప్రజలే..

మొదటి పేజీ తరువాయి..

మెరుగైన రవాణా సౌకర్యం లభించే అవకాశం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సీ ప్లేన్ ప్రయాణం వినూత్న అవకాశం.. ఇటువంటివి అందిపుచ్చుకోవడం ద్వారా సాంకేతికంగా రాష్ట్రం మరింత ముందుకు సాగుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అంతా టూరిజం దేనని సీఎం అన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారం అందించడం ద్వారా వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి ఆక్సిజన్ అందించిన ఘనత ప్రజలదేనని, వారి నమ్మకం మేరకు మళ్లీ ఏపీని తిరిగి దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దేవరకు నిద్రపోనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

విజయవాడలోని పున్నమిఘాట్‌లో శనివారం సీ ప్లేన్ డెమో లాంఛ్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీ ప్లేన్‌లో సహచర మంత్రులతో కలిసి ప్రయాణించారు. అనంతరం శ్రీశైలంలో భ్రమరాంబ – మల్లికార్జునస్వామి దర్శనం అనంతరం తిరిగి సీ ప్లేన్ లో తిరిగి విజయవాడకు పయనం అయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర రోడ్లు అండ్ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ కేశినేని శివనాథ్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీలో మరో నూతన ఆవిష్కరణకు శ్రీకారం : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

రాష్ట్ర రోడ్లు అండ్ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, "డ్రోన్ సదస్సుతో ప్రారంభమై.. నేడు సీ ప్లేన్ డెమో కార్యక్రమంతో.. ఆకాశమే హద్దుగా.. ఆంధ్రప్రదేశ్ లో మరో నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వంలో సాంకేతికంగా, పర్యాటకంగా పలు నూతన కార్యక్రమాలు, ఆవిష్కరణలకు వేదికగా నేడు ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. దేశంలోనే వినూత్న కార్యక్రమాలు మా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి మా శాఖకు ముఖ్యమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతేనని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రజల మధ్య అనుసంధానమను మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఈ ప్రయత్నంలో విమానయాన రంగం ఒక ముఖ్యమైన భాగమని, రాష్ట్ర ప్రజలు దేశీయ, అంతర్జాతీయ గమ్యస్థానాలకు సులభంగా చేరుకోవడానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. ప్రయాణికులకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ప్రతి మూలలో ఆర్థిక వృద్ధి, పర్యాటకం, ఉపాధిని పెంచడానికి మేం విమానాశ్రయాలను నిర్మించి, ఆధునీకరిస్తున్నామన్నారు. మా దృష్టి విమానయాన రంగాన్ని విస్తరించడం, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లాకు మెరుగైన విమాన కనెక్టివిటిని పెంపొందించి దాని నుండి ప్రయోజనం పొందేలా చూడటం, భారతదేశ విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశను ప్రధాన రాష్ట్రంగా నిలబెట్టడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు.

త్వరలో కుప్పం, దగదర్తి వద్ద కూడా విమానాశ్రాయాలు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. 2023–24 లో, ఈ విమానాశ్రయాల ద్వారా 53.35 లక్షలకు పైగా ప్రయాణించారని, 2024–25 చివరి నాటికి ఈ సంఖ్య 59.10 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం అంతటా సీప్లేన్ సేవలను ప్రవేశపెడుతున్నామని, ఈ ఆవిష్కరణ చొరవతో నీటి విమానాశ్రయాల ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలను అనుసందానిస్తుందన్నారు. ప్రకాశం బ్యారేజీ, అరకు, లంబసింగి, రుషికొండ, కాకినాడ, కొనసీమ, శ్రీశైలం, తిరుపతి ప్రభుత్వం గుర్తించిందని, వీటిలో ప్రకాశం బ్యారేజీ, అరకు, రుషికొండ పర్యాటకాన్ని పెంపొందించి, ప్రత్యేకమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయని భావిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా, సీప్లేన్ కోసం డెమో ఫ్లైట్ ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రారంభించబడుతున్నట్టు మంత్రి తెలిపారు. ఇది మన రవాణా పర్యావరణ వ్యవస్థలో నీటి ఆధారిత విమానయానాన్ని ఏకీకృతం చేయడంలో కీలకమైన దశను సూచిస్తుందన్నారు.














జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 10, నవంబర్ 2024 ||



### కూచిపూడి థీమ్‌తో
## టెర్మినల్ డిజైన్లు

మొదటి పేజీ తరువాయి..

ఉండవల్లిలోని తన నివాసంలో గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరును, ప్రోగ్రెస్ ను వివరించారు.

రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ.85 కోట్లతో నిర్మిస్తున్న ఎటిసి టవర్ పనులు 52 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్చాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించాలని సిఎం అన్నారు.

మన సంస్కృతి ప్రతిభింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండాలని సిఎం సూచించారు. మన హస్తకళల ప్రతి రూపాలు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5 చోట్ల ఎయిర్ స్ట్రిప్ లు అందుబాటులోకి తేవాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం పౌర విమాన యాన శాఖ అధికారులకు తెలిపారు.

మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతో పాటు అనంతపురం- తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామని సిఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.



## కంది సాగులో తెగుళ్ళతో జాగ్రత్త!

- రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

వెంకటాపురం, మహానాడు: రాప్తాడు నియోజకవర్గంలో కంది పంటకు ప్రమాదకర పురుగు వ్యాపించిందని.. దీని వలన పంట దెబ్బతింటుందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామ సమీపంలోని సొంత వ్యవసాయక్షేత్రంలో సాగు చేస్తున్న కంది పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అసలు కంది పంటకు ఏ పురుగు ఆశించింది.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది ఆరా తీశారు.

ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ కంది పంటకు ప్రస్తుతం మరూక అనే మచ్చల పురుగు వ్యాపించిందని.. దీని వలన పంట దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనికి సకా లంలో ఎమామెక్టిన్ బెంజోట్ ఒక లీటర్ నీటికి ఒక గ్రామ్, డెల్టామెత్రిమ్ ఒక లీటర్ నీటికి ఒక ఎమ్.ఎల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 25వేల ఎకరాల వరకు కంది పంట సాగు చేశారని పురుగు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పురుగు నివారణకు రైతులు ఇష్టం వచ్చిన మందులతో పిచికారి చేసి మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు సకాలంలో తగిన సూచనలు చేయాలని ఆమె ఆదేశించారు.

## పోలీసులను కోర్టుకీడుస్తాం



- అధికార పార్టీ ప్రోత్సాహంతోనే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టులు
- అన్యాయంగా అరెస్టు చేసిన పోలీసుపై చర్యలు తీసుకునేంతవరకు పోరాడుతాం
- మా మీద అసభ్యకర పోస్టుల పెట్టిన టీడీపీ యాక్టివిస్టులపై చర్యలేవి: పోలీసులను నిలదీసిన మాజీ మంత్రి అంబటి
- డీజీపీ సిహెచ్.ద్వారకా తిరుమలరావుకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్ కుమార్, ఇతర నేతలు

మంగళగిరి: రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్సీపీతో సోషల్ మీడియా యాక్టివిస్టులను తీసుకెళ్తున్న పోలీసులు.. వారి అరెస్టును చూపించకుండా... రోజుల తరబడి వివిధ పోలీస్ స్టేషన్లలో తిప్పడం, వేధించడంతో పాటు వారిని కొడుతూ చిత్రహింసలకు గురిచేయడంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైన నేపథ్యంలో తప్పక... పోలీసులు ఇవాళ సుధారాణి దంపతులను గుంటూరు మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరిచారని ఆయన స్పష్టం చేశారు. సుధారాణి, ఆమె భర్తను పోలీసులు దారుణంగా కొట్టిన విషయాన్ని మెజిస్ట్రేట్ ముందే స్టేట్‌మెంట్ రికార్డు చేసిన విషయాన్ని వెల్లడించారు. ఈ రకంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

అధికార తెలుగుదేశం పార్టీ నేతల ప్రోత్సాహంతోనే పోలీసులు వైయస్సార్సీపీ నేతలపై దాడికి దిగుతున్నారని అంబటి మండిపడ్డారు. వీటిని తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ మీద అసభ్యంగా పోస్టులు పెట్టినవారిని తాము సమర్ధించడంలేదన్న అంబటి... ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే కేసులు ఫైల్ చేయడం ఏంటని ప్రశ్నించారు.

అమ్మకు నిల్... తండ్రికి ఫుల్, విద్య వద్దు.. మద్యం ముద్దు అంటే కేసులు పెడతారా అని నిలదీశారు. ఇదే విషయాన్ని డీజీపీకి వివరించామన్నారు. అధికార పార్టీ నేతలపై ఏ పోస్టులు పెట్టారని మీరు అరెస్టు చేశారో... అదే రకంగా జగన్మోహన్ రెడ్డి, భారతమ్మ, వైయస్సార్సీపీ మాజీ మంత్రులుమీద అత్యంత దారుణంగా పోస్టులు పెట్టిన వారిపై ఏ రకమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ధర్మమేనా? అని నిలదీశారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే... ఇలాంటి పోస్టులు పెట్టిన టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను కూడా అరెస్టు చేస్తుందా? లేదా? అన్న అంశాన్ని వేచి చూస్తామన్నారు.

అక్రమంగా వైయస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను నిర్బంధించిన పోలీసులపై చర్యలు తీసుకునేంతవరకు కచ్చితంగా పోరాటం చేస్తామని అంబటి స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే సహించనన్న చంద్రబాబు... ఆడబిడ్డ సుధారాణిని పోలీసులు తీవ్రంగా కొట్టిన ఘటనపై ఏ విధంగా స్పందిస్తారని ప్రశ్నించారు.

### అధికార పార్టీ కక్షసాధింపు: ఆదిమూలపు సురేష్.

ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను, తప్పిదాలను వైయస్సార్సీపీ కార్యకర్తలు చూపిస్తే.. అధికార పార్టీ కక్షసాధింపు చర్యలకు దిగుతోందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులతో పాటు వారి కుటుంబసభ్యులనూ వేధించడంపై ఆయన మండిపడ్డారు. ఇప్పటికీ కొంతమంది వైయస్సార్సీపీ కార్యకర్తలు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బాధిత కుటుంబాల తరఫున హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలు చేశామన్నారు. చివరకు హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు వారిని కోర్టుల్లో ప్రవేశపెట్టకతప్పలేదన్నారు.

### ప్రభుత్వం మద్దతుతో పేకాట క్లబ్బులు: యర్రగొండపాలెం ఎమ్మెల్యే. తాటిపత్రి చంద్రశేఖర్

రాష్ట్రంలో ప్రభుత్వం మద్దతుతో పేకాట క్లబ్బులు నడుస్తున్నాయని సోషల్ మీడియా ప్లాట్‌పాం ఎక్స్‌లో పోస్టు చేస్తే దానిపై కేసు పెట్టి యర్రగొండపాలెం ఎస్ఐ తనకు వాట్సప్‌లో ఎఫ్ఐఆర్ పంపించడంపై ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పేకాట క్లబ్బులు సాగుతున్నాయని... సాక్షాత్తూ టీడీపీ అనంతపురం ఎమ్మెల్యే జూలై 5న పేకాట క్లబ్బులు తెరిపిస్తానని బహిరంగంగా మాట్లాడారని ఆయనపై ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు.

మరోవైపు కూటమిపార్టీలకు మద్ధతునిచ్చే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానెల్‌లో ఆగష్టు 5న రాష్ట్రంలో విచ్చల విడిగా పేకాట నడుస్తుందని వార్తలు వచ్చాయన్నారు. ఇవేవీ ఎందుకు కనిపించలేదని నిలదీశారు.

దానికి పరాకాష్టగా ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యతగల ఎమ్మెల్యేగా ప్రశ్నిస్తే... అదే నేరం, తప్పుగా నాపైనే కేసులు పెట్టడం పిరికిపంద చర్య అని చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యర్రగొండ పాలెంలో ఎస్టీ మహిళమీద టీడీపీ నేత దాడిచేస్తే... పోలీస్ స్టేషన్‌లో పిటీ కేసు నమోదు చేసి బాధిత మహిళ మీద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో తప్ప ఇంత దుర్మార్గం, ఇంత అరాచకం, మారణకాండ గతంలో ఏ ప్రభుత్వంలోనూ లేవని తేల్చి చెప్పారు. అయినా బాధ్యత గల ప్రతిపక్షంగా తాము ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి బూతుల సీఎం.. కేసీఆర్ రైతుల సీఎం

నర్సాపూర్,మహానాడు: మీ అందరిని చూస్తే మళ్ళీ ఉద్యమ రోజులు గుర్తుకొస్తున్నాయి. మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రైతు రుణమాఫీ చేసేందుకు ఈ రైతు దీక్షను సునీత లక్ష్మారెడ్డి ఏర్పాటు చేశారు. నెల రోజులు దాటిన రైతుల వడ్లను కొనడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. పంట చేతికి వచ్చిన రైతుబంధు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతను చూపేందుకు ఈ రైతు దీక్ష.

ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ఎవరు అడగకపోయినా రైతుల కోసం రైతుబంధు పెట్టింది కేసీఆర్. ఎకరానికి పదివేల రూపాయలు ఇచ్చి, రైతులకు ఐదు లక్షల రూపాయల రైతు బీమా అందించిన కేసీఆర్. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చింది మన కేసీఆర్. రైతుల పంటను గింజ లేకుండా కొన్నది మన కేసీఆర్. రైతులకు నీటి తీరువ లేకుండా చేసింది కేసీఆర్. అందుకే కెసిఆర్ ని రైతుల సీఎం అని కొనియాడారు.

బూతుల సీఎంగా చరిత్రలో నిలిచాడు రేవంత్ రెడ్డి. కెసిఆర్ రైతుల సీఎం అయితే రేవంత్ రెడ్డి బూతుల సీఎం. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆరు హామీలు అమలు చేశామని చెప్పుకుంటున్నారు. మహిళలకు 2500 రూపాయలు ఎగపెట్టింది కాంగ్రెస్ పార్టీ. 2 లక్షల రుణమాఫీ రైతులకు చేశారా?. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఇచ్చారా? 4000 పెన్షన్ ఇస్తామన్నారు ఇచ్చారా?

అన్ని హామీలు ఎగపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చెప్పుకోవడం దుర్మార్గం.దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రైతు రుణమాఫీ చేస్తానని మోసం చేసింది రేవంత్ రెడ్డి.

ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు పెట్టి మెదక్ చర్చి మీద ఒట్టు పెట్టి రైతులనే కాదు దేవుళ్లను కూడా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి వచ్చినంక గ్యారెంటీకి బాండ్ పేపర్ కు విలువ లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి గ్యారెంటీ అనే పదానికి విలువ తీసింది కాంగ్రెస్ పార్టీ.ఈ సగం రుణమాఫీ కూడా బిఆర్ఎస్ పార్టీ కొట్లాడుతూనే జరిగింది.

డిసెంబర్ 9 అన్నరు కాలేదు, పంద్రాగస్టు కు రుణమాఫీ చేస్తారని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టిండు కాలేదు. నిన్న పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దగ్గర తప్పైన ఒప్పుకుంటాడేమో అనుకున్నా. ఆ దేవుని దగ్గరికి పోయి మళ్లీ ప్రజలను మోసం చేసే విధంగానే ప్రవర్తించాడు.

పంద్రాగస్టు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు చేసి పూర్తి రుణమాఫీ చేయకుండా పారిపోయిండు రేవంత్ రెడ్డి. వాయిదాలు మీద వాయిదాలు పెట్టి వాయిదాల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారింది. హరీష్ రావు మూసి పాదయాత్ర చేయమని రేవంత్ రెడ్డి అంటున్నాడు. మూసిల ఇండ్లు కూలగొట్టింది ఎక్కడ, నువ్వు పాదయాత్ర చేసింది ఎక్కడ? ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావు అక్కడ నుంచి పాదయాత్ర చేద్దాం రా రేవంత్ రెడ్డి.

66 ఏండ్ల కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల పుణ్యమే మూసి కాలుష్యం. 3800 కోట్లు ఖర్చుపెట్టి మూసి పునర్జీవం ప్రారంభించారు కేసీఆర్. కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలో పుణ్యమే నల్గొండ ఫ్లోరోసిస్. ఆంధ్ర బాబుల బ్యాగులు మోసిన రేవంత్ రెడ్డికి కెసిఆర్, తెలంగాణ విలువ ఏం తెలుసు?

ఈ రాష్ట్రాన్ని ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దింది కేసీఆర్.ఎక్కడైతే ఇండ్లు కూల కొట్టావో, ఎక్కడైతే ప్రజల కడుపు మంట ఉందో అక్కడ నుంచే మూసి పాదయాత్ర ప్రారంభిద్దాం. రుణమాఫీ ఎగ్గొట్టినవు, రైతుబంధు ఎగ్గొట్టినవ్, బతుకమ్మ ఎగ్గొట్టినవ్, కెసిఆర్ కిట్టె ఎగ్గొట్టినవ్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఎగ్గొట్టినవ్. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగవు. రేవంత్ రెడ్డి తిట్లకు ఈ గులాబీ జెండాలు భయపడవు.

రేవంత్ రెడ్డి తిట్లు, కేసిఆర్ ది కిట్లు. కెసిఆర్ రెండుసార్లు రైతుబంధు ఇస్తున్నాడు మూడుసార్లు రైతుబంధు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ ఇప్పుడు ఉన్న రైతుబంధు ఎగపెట్టిండు రేవంత్ రెడ్డి. మూసి మురికి కంటే రేవంత్ రెడ్డి మాటలే ఎక్కువ కంపు.. మాటలు కాదు చేతలు చేసి చూపించు రేవంత్ రెడ్డి.

సినిమాలకు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టు. రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే రాజకీయాల్లో కూడా ఏ సర్టిఫికెట్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ నాయకులకు కూడా సెన్సార్ బోర్డు ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది.

రేవంత్ రెడ్డి తెలివి ఎంత అంటే హైదరాబాద్కు మూడు దిక్కుల సముద్రం ఉందంట. బాక్రానంగల్ ప్రాజెక్ట్ తెలంగాణలో ఉందంట. దిల్ సుఖనగర్ లో విమానాల అమ్ముతరట. నోరు తెరిస్తే అబద్దాలు తప్ప ఈ ముఖ్యమంత్రి కి ఏమి రావు.

కొండా లక్ష్మణ్ బాపూజీ నల్గొండ లో పుట్టిండని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కొండా లక్ష్మణ్ బాపూజీ పుట్టింది అదిలాబాదులో. ఈ ముఖ్యమంత్రి నోటికొచ్చిన అబద్ధాన్ని చెబుతూ ముఖ్యమంత్రి కూర్చి విలువ దిగజార్చుండు. తెలంగాణలో 30% వడ్లు దళారుల పాలయ్యాయి. ప్రభుత్వం ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదని రైతులు దళారులకు 1700లకు అమ్ముకుంటున్నారు.

2300 మద్దతు ధర, 500 బోనస్ కలిపి 2800 రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలి. కానీ రేవంత్ రెడ్డి చేతగాని ప్రభుత్వం వల్ల వెయ్యి రూపాయలు రైతు నష్టపోతున్నాడు. మిగిలిన వడ్లనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కొని రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వాలి. కచ్చితంగా రైతు భరోసా వానకాలం యాసంగి కలిపి 15000 రూపాయలు ఇవ్వాల్సిందే. ఇచ్చేదాకా బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుంది. రైతులు కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రశ్నించండి. ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో మహారాష్ట్రకు పోతే డిప్యూటీ సీఎం మరో ప్రత్యేక విమానంలో జార?ండ్ వెళ్లారట, ఇంకో మంత్రి సీతక్క కేరళకు వెళ్లారట, మరో మంత్రి శ్రీధర్ బాబు మలేషియాకి వెళ్లారట. గాలి మోటర్లు జల్సాల్ చేస్తుంటే ప్రజలేమో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు గాలి మోటర్ లో తిరిగి రైతులను ప్రజలను గాలికి వదిలేశారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఇప్పుడు మహారాష్ట్రలోనూ గారడీ గ్యారంటీలు.. కాంగ్రెస్ గారడీల గ్యారెంటీల గురించి తెలిసే హర్యానాలో కాంగ్రెస్ను ఓడించారు ఇప్పుడు మహారాష్ట్రలో కూడా అదే పరిస్థితి వస్తుంది. మహారాష్ట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో రైతుల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని చెప్తున్నారు. మనలాగే మహారాష్ట్ర ప్రజలు మోసపోవద్దంటే, మనం కూడా మహారాష్ట్రలో ఉన్న మన బంధువులకు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని చెప్పాలి. కలెక్టర్ల కాళ్ళ మీద రైతులు పడే దుస్థితి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఈనెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు జరపాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు అన్నారంట. రుణమాఫీ చేయనందుకు విజయ ఉత్సవమా.? రైతుబంధు ఎగ కొట్టినందుకు విజయోత్సవమా? మహిళలకు 2500 ఎగ్గొట్టినందుకు విజయ ఉత్సవమా?

ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇల్లు కొట్టినందుకు విజయ ఉత్సవాల? ఊర్లలో సర్వే కొచ్చినోళ్ళకు ఒకటి రాసుకోమనండి. మాకు రుణమాఫీ కాలేదని సర్వేలో రాయించండి. మాకు 4000 పెన్షన్ రాలేదని సర్వేల రాయించండి. సంవత్సరం 2000 రూపాయల పెన్షన్ ఇచ్చి అవ్వ తాతలకు 22 వేల రూపాయల పెన్షన్ బాకీపడ్డాడు రేవంత్ రెడ్డి. సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని సర్వేలో రాయించండి. సర్వే ప్రజల కోసమే కదా ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయని హామీలను సర్వేలో రాయించండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.. పోరాడితే పోయేదేమీ లేదు రైతు బంధు వస్తది రుణమాఫీ జరుగుతది. అధికారంలో అభివృద్ధి చేశాం ప్రతిపక్షంలో ప్రజల కోసం పోరాటం చేస్తున్నాం. నర్సాపూర్ చిన్న ఘనపూర్ గ్రామంలో సిద్ధ రాములు అనే కాంగ్రెస్ కార్యకర్త, నేను కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్న అని చెప్పాడు.



మొన్న నల్గొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో మండల పార్టీ నాయకులు ఏ ఊర్లకు పోయిన ప్రజలు నిలదీస్తున్నారని కార్యకర్తలు వాపోయారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిచి అధికారంలోకి రాబోతుంది.

సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీదనే దాడి చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలను నాయకులను అన్యాయంగా కేసులు పెట్టిన వేధించిన తస్మాత్ జాగ్రత్త. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.అధికారులు, పోలీసులు ఖబడ్దార్ మా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే వచ్చేది మా ప్రభుత్వం గుర్తించుకొండి..మా ప్రభుత్వం లో వడ్డీతో సహా చెల్లిస్తాం...

ఆంధ్రప్రదేశ్లో పోలీసులకు ఏ పరిస్థితి వచ్చిందో ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుంది వడ్డీతో సహా చెల్లిస్తాం. గణపురం సొసైటీలో 600 మంది రైతులు ఉంటే ఒకరికి కూడా రుణమాఫీ కాలేదు. రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ వాగుల దునుకుతాడో చెప్పాలి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఏడుపాయల అమ్మవారి దగ్గరికి వచ్చి క్షమాపణ అడిగి రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కాలం కాలేదని చెరువుల్లో చాప పిల్లలు వదలని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జయరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, పద్మ దేవేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓర్వకల్‌లో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు

- స్థలాలను పరిశీలించి డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్
- స్థల సేకరణ త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- జిల్లా ఆర్టీజీఎస్, ఫైబర్ నెట్ జిల్లా కేంద్రాలూ పరిశీలన

అమరావతి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల స్థలంలో డ్రోన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఓర్వకల్లు ప్రాంతాన్ని డ్రోన్ హబ్ గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో ఈ హబ్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఓర్వకల్లు, పాలకొలను, కోమరోలు, చింతపల్లె, సోమయాజుల పల్లోలో డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన భూములను స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన డ్రోన్ హబ్ స్థలాల సేకరణ గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

చింతలపల్లె గ్రామం వద్ద పాలకొలను, మరియు కొమరోలు వద్ద కొన్ని భూములు డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన స్థలాలున్నాయని వివరించారు. ఆ స్థలాలను కూడా డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా ఏర్పాటు చేయాలని సీఎం ఎంతో దృఢ నిశ్చయ్యంతో ఉన్నారని, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని చెప్పారు.

ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు వల్ల ఇక్కడ ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ హబ్ ఏర్పాటుకు కావాల్సిన భూముల సేకరణకు అత్యంత ప్రాధాన్యతివ్వాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా భూములను గురించి ఈ స్థల సేకరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థల సేకరణ, అనువైన స్థలాల గుర్తింపులో రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.



భూములు గుర్తింపు ఒకసారి పూర్తి చేస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని, సీఎం సూచనలతో ఈ ప్రాజెక్టు ఈ భూముల్లో ఎక్కడ ఏర్పాటు చేయాలనేదానిపైన ఒక తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. స్థల సేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుబడా అధికారులు పని చేయాలని సూచించారు. ఓర్వకల్ ఆర్డీఓ సందీప్ కుమార్‌బీ ఏపీఐఐసీ జోనల్ మేనేర్, మండల తహసీల్దార్ విద్యాసాగర్‌లు ఆ ప్రాంతంలో భూముల లభ్యత గురించి డ్రోన్ కార్పొరేషన్ సీఎండీకి వివరించారు.

### జిల్లా ఆర్టీజీఎస్ కేంద్రం పరిశీలన

కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న రిలయ్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ జిల్లా సెంటర్ నిర్మాణ పనులను ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ పరిశీలించారు. కర్నూలు పర్యటనలో భాగంగా ఆయన జిల్లా కలెక్టరేట్‌లో చేపడుతున్న ఆర్టీజీఎస్ నిర్మాణ పనులు ఎంత మాత్రం జరుగతున్నాయనేదాని గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా ఆర్టీజీఎస్ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలోనూ కలెక్టరేట్‌కు అనుసంధానంగా ఒక ప్రత్యేక ఆర్టీజీఎస్ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని తద్వారా ఆయా జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ఈవెంట్స్ అండ్ ఇన్సిడెంట్స్‌ను రియల్ టైమ్‌లో పరిశీలించి, సమీక్షించే వీలు కలుతుతుందన్నారు. ఈ కేంద్రా నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతిచ్చి నిర్ణీత గడువులోపు వీటి నిర్మానలను పూర్తి చేయాలన్నారు.

### ఫైబర్‌నెట్ కేంద్రం పరిశీలన

కర్నూలు జిల్లాలోని ఫైబర్ నెట్ కేంద్రాన్ని కూడా ఏపీ ఫైబర్ నెట్ సీఎండీ హోదాలో దినేష్ కుయమార్ పరిశీలించారు. కర్నూలు జిల్లాలో ఫైబర్ నెట్ విస్తరణ పనులను అక్కడి అధికారులతో ఆయన సమీక్షించారు.

10

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 10, నవంబర్ 2024 ‖

## "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "డ్రింకర్ సాయి" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ ను స్టార్ డైరెక్టర్ మారుతి లాంచ్ చేశారు. "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్, టైటిల్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని ప్రశంసించిన మారుతి మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. త్వరలోనే "డ్రింకర్ సాయి" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



## 'కంగువా'లో పాట పాడిన శ్రద్ధా దాస్



ఇనటిగా శ్రద్ధా దాస్‌కి మంచి పేరు ఉంది. ఇక ఇప్పుడు ఆమె ప్రొఫెషనల్ ప్లేబ్యాక్ సింగర్‌గా మారిపోయారు. ఇప్పుడు ఆమెను గాయనిగా ప్రేక్షకులకు దేవీ శ్రీ ప్రసాద్ పరిచయం చేస్తున్నారు. సూర్య నటించిన పాన్ ఇండియా చిత్రం కంగువాలో శ్రద్ధా దాస్ ఓ పెప్పీ సాంగ్‌ను ఆలపించారు. సూర్య, దిశా పటాని, బాబీ డియోల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కంగువా చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి.

కంగువా నుంచి వచ్చిన యోలో పాట అందరినీ అలరించింది. యూట్యూబ్‌లో ఇప్పటికే మిలియన్ల వ్యూస్ సాధించింది.

దేవి శ్రీ ప్రసాద్, శ్రద్ధా దాస్, సాగర్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాకేందు మౌళి సాహిత్యం అందరినీ ఆకట్టుకుంది. యోలో పాటలోని శ్రద్ధా దాస్ గాత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.

## వాసు లాంటి క్యారెక్టర్ దొరకడం యాక్టర్‌గా నా అదృష్టం: వరుణ్ తేజ్

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**'మట్కా' కథ ఎలా ఉండబోతోంది ?**

వాసు అనే అబ్బాయి కథే మట్కా. తను బర్మా నుంచి శరణార్థి గా వైజాగ్ వస్తాడు. 1958 నుంచి 82 వరకు తను అంచెలంచెలుగా ఎలా ఎదిగాడు అనేది చూపిస్తాం. వాసు అనే అబ్బాయి లైఫ్ స్టోరీ ఇది.

**మట్కా కింగ్ రతన్ ఖత్రి క్యారెక్టర్ తో వాసుకి పోలిక ఉందా?**

డైరెక్టర్ ఈ కథని తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చేద్దామని భావించారు. రతన్ ఖత్రి ది ముంబై నేపథ్యం. తను పాకిస్తాన్ నుంచి ముంబై వచ్చారు. పైగా ఆయన చేసిన పనులను జనాలు రూమర్స్ లా మాట్లాడుకోవడమే తప్పితే కొన్నిటికి ఆధారాలు లేవు. సెల్ ఫోన్స్ లేని రోజుల్లో దేశం మొత్తం ఒకే నెంబర్ ని ఒకే రోజు పంపించడాని చెప్తుంటారు. తను ఎలా పంపించాడో ఎవరికీ తెలియదు. మా డైరెక్టర్ ఒకవేళ తనే మట్కా కింగ్ అయి ఉంటే తను ఎలా చేసేవారో అని ఆలోచించి ఆయనకు వచ్చిన ఐడియాస్ తో వాసు క్యారెక్టర్ ని డిజైన్ చేశారు.

**వాసు క్యారెక్టర్ కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**

మేజర్ హోంవర్క్ అంటే డైరెక్టర్ తో చాలా టైం స్పెండ్ చేశాను. చాలాసార్లు స్క్రిప్ట్ చదివాను. క్యారెక్టర్ లోకి తీసుకు రావడానికి అది చాలా హెల్ప్ చేస్తుంది. చదువుతున్నప్పుడే వాసు క్యారెక్టర్ ఎలా ఉంటుందో ఒక అంచనాకొస్తాం. దానితో ఒక స్ట్రక్చర్ బిల్డ్ అవుతుంది. తను ఎలా కూర్చుంటాడు? ఎలా నడుస్తాడు? ఎలా సిగరెట్ కాలుస్తాడు? ఇవన్నీ ఒక చదువుతున్నప్పుడే ఐడియా వచ్చేస్తుంది.

ఇక ఉత్తరాంధ్ర యాస విషయానికి వస్తే వాసు బర్మా నుంచి వస్తాడు కాబట్టి తను ఆ యాస మాట్లాడాల్సిన అవసరం బిగినింగ్ లోనే ఉండదు. ఆ క్యారెక్టర్ జర్నీ జరుగుతున్న కొద్దీ అక్కడ యాస పడుతుంది. తన ఏజ్ పెరిగిన కొద్దీ తన క్యారెక్టర్ తో పాటు బ్యాడీ లాంగ్వేజ్, యాస పాలిష్ అవుతుంది.

మట్కా ప్రొడక్షన్ డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. షూటింగ్ లొకేషన్లో అవతలి యాక్టర్‌తో కూర్చుని మాట్లాడుతున్నప్పుడు ఆయన ఇచ్చిన రెస్పాన్స్ కూడా హెల్ప్ అయ్యింది. సినిమా కోసం స్క్రిప్ట్ రీడింగ్ సెషన్స్ కూడా చేశాం.



**కరుణ కుమార్ గత సినిమాల్లో కుల వివక్ష అనేది ఎక్కడో అండర్ లైన్ గా ఉంటుంది. ఇందులో ఎలాంటి పాయింట్ ని టచ్ చేశారు?**

మట్కా సందేశాత్మక చిత్రం కాదు. ఇది ప్రాపర్ కమర్షియల్ మాస్ ఫిలిం. వాసు క్యారెక్టర్ లో తనకి ఎవడూ హెల్ప్ చేయడనే ఒక బాధ, కోపం కనిపిస్తుంది. వాసు క్యారెక్టర్ తో ట్రావెల్ చేస్తున్న కొద్దీ తను చెప్పేది కొన్నిసార్లు నిజం అనిపిస్తుంది. కొన్నిసార్లు పాపమనిపిస్తుం. కొన్నిసార్లు ఆ క్యారెక్టర్ మీద కోపం కూడా వస్తుంది. ప్రతి ఈ మనిషిలో ఐదేళ్ల కు ఒకసారి తన వ్యక్తిత్వం ఎక్కడో చోట మారుతూ ఉంటుంది. వాసు క్యారెక్టర్ లో ఇవన్నీ కనిపిస్తాయి. ఈ దేశంలో చెలామణి అయ్యే ప్రతీ రూపాయిలో 90 పైసలు ఒక్కడే సంపాదిస్తాడు. మిగతా 10 పైసల గురించి 99 మంది కొట్టుకుంటారు. వాసు ఆ ఒక్క పెర్సెంట్‌లో వుండాలనుకుంటాడు. ఇది కాన్సెప్ట్ అఫ్ ది ఫిల్మ్.

**ఈ సినిమాని ఒప్పుకోవడానికి ప్రధాన కారణం?**

మట్కా సినిమాని ఒప్పుకోవడానికి వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ రీజన్ క్యారెక్టరైజేషన్. చాలా స్ట్రాంగ్ గా రాసిన క్యారెక్టర్ ఇది. మంచి, చెడు అని కాదు.. ఆడియన్స్ థియేటర్స్ లో కూర్చున్నప్పుడు ఒక క్యారెక్టర్ తో కనెక్ట్ అవ్వాలి, ఆ క్యారెక్టర్ తో ట్రావెల్ అవ్వాలి, వాడు గెలవాలనుకోవాలి, వాడిని ప్రేమించాలి.. అదే కమర్షియల్ సినిమా ఫార్ములా. అలా చూసుకుంటే వాసు క్యారెక్టర్ తో ఆడియన్స్ అందరూ కనెక్ట్ అవుతారు. 60, 70 టైమ్స్ లోకి ఆడియన్స్ వెళ్తారు. రెండున్నర గంటలు వాసు తో పాటు ట్రావెల్ అవుతారు. మాస్ ఆడియన్స్ ని టార్గెట్ చేసి చేసిన సినిమా ఇది. అభిమానులందరికీ నచ్చేలా వుంటుంది.

## కిరణ్ అబ్బవరం సినిమాను వదల్లేదు

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం 'క'. తన్వీరామ్, నయన సారిక హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రానికి సుజీత్, సందీప్ దర్శకులు. చింతా గోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం సంచలన విజయం దిశగా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం గ్రాండ్



సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బన్నీవాస్ 'క' టీమ్‌ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ "నాకు మనస్ఫూర్తిగా అనిపిస్తే తప్ప నేను ఇలాంటి వేడుకలకు రాను. ఈసినిమా గురించి మనస్ఫూర్తిగా మాట్లాడాలి అని అనుకున్నాను. అందుకే వచ్చాను. నాకు ఈ సినిమా నిజంగా బాగా నచ్చింది. నేను ఎన్నో కథలు విన్నాను. ఎన్నో వందల కథలు వినడం వల్ల సినిమా గురించి ఎంతో కొంత ఎక్స్‌పెక్ట్ చేస్తాం. కానీ ఈ సినిమా క్లైమాక్స్ నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. ఇలాంటి పతాక సన్నివేశాలు వస్తాయని నేను గెస్ చేయలేదు. ఈ మధ్య కాలంలో గ్రేట్ స్క్రీన్‌ప్లే ఇది. స్క్రీన్‌ప్లేలో చిన్న తప్పు కూడా లేదు.. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇది. పతాక సన్నివేశాల్లో ఈ సినిమా స్క్రీన్‌ప్లే విషయంలో క్లాప్స్ పడ్డాయి. మీరు ఎంత గొప్ప రచయిత అయినా ఈ సినిమా క్లైమాక్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తే మీరు దేవుళ్లతో సమానం.ఈ సినిమాలో పనిచేసిన అందరికి శుభాకాంక్షలు. అందరికి మంచి భవిష్యత్ వుండాలని కోరుకుంటున్నాను.

ఈ నిర్మాత గట్స్ అభినందనీయం. ఈ సినిమా బడ్జెట్ విని షాక్ అయ్యాను. కిరణ్, వంశీ నాకు నా మనసుకు దగ్గరయిన వ్యక్తులు. వంశీ నందిపాటి నాకు రేట్ చెప్పకుండా కొన్నాడు. రేట్ తెలిసి షాక్ అయ్యాను. నాకు కూడా ఈ నెంబర్ తెలిసి కంగారు పడ్డాను. సినిమా చూసిన తరువాత వీళ్ల క్యాలికేలేషన్స్ వంశీ నమ్మకం నిజమైంది. సక్సెస్ పాయింట్ వద్దకు వెళ్లే వరకు ఫైట్ చేయాలి. ఈ టీమ్ మరిన్ని విజయాలు అందుకోవాలి అన్నారు.


## "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్ లెంట్ రెస్పాన్స్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా సకుటుంబంగా ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో చేతన్ కృష్ణ మాట్లాడుతూ – మా "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల దగ్గర నుంచి ఎక్సలెంట్ రెస్పాన్స్ వస్తోంది. మీడియా నుంచి కూడా చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. నిన్న (ఫ్రైడే) మార్నింగ్ నుంచి రాత్రి వరకు ప్రతి షోకు థియేటర్స్ లో ఫుట్ ఫాల్స్ పెరిగాయి. సినిమా చాలా బాగుందంటే తప్ప ఆడియెన్స్ బయటకు రాని ఈ ట్రెండ్ లో మా మూవీకి 70, 80 పర్సెంట్ హౌస్ ఫుల్స్ కావడం సంతోషంగా ఉంది. సినిమాలో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ ఉంటుందని మేము ముందునుంచీ చెబుతూ వస్తున్నాం. ఆ ఎంటర్ టైన్ మెంట్ కే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు అన్నారు.



## భరత్ రామ్ హీరోగా 'ఏ రోజైతే చూశానో నిన్ను'

చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా నటించిన భరత్ రామ్ హీరోగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్ నుంచి స్క్రీన్ ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడు అయిన రాజు బొనగాని దర్శకత్వంలో వస్తున్న సినిమా 'ఏ రోజైతే చూశానో నిన్ను'. గతంలో మహేష్ బాబు, నాగర్జున, రవితేజ, హీరోలుగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ నుంచి ఎన్నో విజయవంతమైన సినిమాలు రాగా ఇప్పుడు భరత్ రామ్‌ని హీరోగా పరిచయం చేస్తూ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. అతి త్వరలో హీరోయిన్‌ను కూడా ఎంపిక చేసి డిసెంబర్‌లో షూట్ మొదలు పెడుతున్నట్టుగా మేకర్స్ తెలిపారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144